# రాగ రసరంజని


"మధుర కవి"

ఇరువారం లోకనాథం

# రాగ రస రంజని

## శ్రీదేవి సంకీర్తనలు

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ధర్మప్రచార మత విషయిక
గ్రంథమున కొసంగు ఆర్థిక సహాయంతో ప్రచురింపబడినది!



"మధుర కవి"

**ఇరువారం లోకనాథం**

ప్రథమ ముద్రణ
1000 ప్రతులు
డిసంబరు 1994

సర్వస్వామ్యములు రచయితవి.

వెల రూ 20/-

ముద్రణ :-
పి. బాలయ్య
నాగరత్న ప్రింటర్సు
చిత్తూరు.

ప్రతులకు
ఇరువారం లోకనాథం
శ్రీ దేవి ఫారమ్
ఇరువారం–517 124
చిత్తూరు

This Book is Published with the Financial assistance of Tirumala - Tirupathi Devasthanams under their scheme aid to publish Religious books.

# ఉపాస్తి

దిక్కు కాలంబు లనిలేక - దీప్తి గాంచి
ఆది అంత్యము లేనట్టి - ఆది శక్తి
జ్ఞానమూర్తి సచ్చాంతతే - జంబు నెపుడు
మనమున నుపాస్తి సేతును - మహిత శక్తి ॥

# అంకితము

ఎన్నో నోములు నోచి; నవమాసములు మోసి; ఈ జన్మను ప్రసాదించి; ప్రేమాభిమానములతో పెంచి; విద్యా బుద్ధులను, లౌకిక జ్ఞానమును గరపి; ప్రతిభావ్యుత్పత్తులు గల కవి పండితుడుగా నన్ను తీర్చి దిద్దిన మదీయ మాతాపితలు

మాతృమూర్తి

## శ్రీమతి జానకమ్మ

పితృమూర్తి

## శ్రీ ఎ. నరసింగపిళ్ళై

గారల

పాద పద్మములకు భక్త్యంజలి ఘటిస్తూ

ఈ "కాగరసరంజని" గ్రంథాన్ని అంకితము

గావించి పితౄణమును తీర్చుకొను చున్నాను.

ఇరువారం లోకనాథం

R. S. V. Narasimha Raju,
B.A., B.L.,
ADVOCATE
Jeneral Secretary
Sri Rama Vilasa Sabha,

Chittoor

25-11-94

మిత్రులు లోకనాథంగారు !

మీరు దయతో అందించిన సంకీర్తనలను పాడుకొంటూ ఆమూలాగ్రం భక్తితో చదివాను. మీరు భక్త్యావేశంతో రచించిన కీర్తనలు మిమ్ములనే గాక మమ్ములనందరిని, మరియు ఈ సమాజమును తరింపజేస్తుంది. మీరచన లోని పదాలు సరళములు. సరసములు మరియు పంచామృతాలు. మీరు వ్రాసిన ప్రతికీర్తన హృద్యంగా యుండి దేవ, దేవిని సాక్షత్కరింపజేస్తుంది. మీరు మధురకవిగా సార్థకనామ ధేయులైనారు. మీరు వ్రాసిన

"ఏకులంనాది - ఏమతమునాది." కీర్తనలోని

"కుల మతమ్ములులేని. కొత్తలోకమున
జాతి విద్వేషములు లేని - నవ్యజగమ్మున
సమ సమాజము కల్గు - మమతా జగత్తున
జీవింపగానెంతు - దీవింపుమో తల్లి"

ఈచరణం ఒక కొత్త సమాజా విర్భవానికి నాంది పలికే వైతాళికులైనారు. మేమంతా మీకు కృతజ్ఞులం. మీ కీర్తనలు త్యాగరాజు కీర్తనల సరసన, అన్నమయ్య క్షేత్రయ్య, మరియు మా కార్వేటినగర సారంగ పాణి పదముల సరసన చిరకాలము నిలచి, బహుళ ప్రజాదరణ పొందగలవని, మానవుని దేవునిస్థాయికి తీసుకొని పోగలవని విశ్వసిస్తున్నాను. ఈ మహత్తర రచన గావించిన మీరు ధన్యులు. ఈ రచన ప్రచురణలో శ్రీ T. T. D. వారు మీకు సహకరించడం మీ భాగ్యం.

ఆచార్య విశ్వనాథ అరుణాచలం
ప్రిన్సిపాల్, S. V. U. కాలేజీ

తిరుపతి
31—5—34

మిత్రులు, మధుర కవులు, సుప్రసిద్ధ విద్వాంసులు, కళాకారులు, సంగీతజ్ఞులైన శ్రీ ఇరువారం లోకనాథంగారు రచించిన "రాగ రస రంజని" గ్రంథాన్ని చదివాను. సంగీతంలో నాకు బొత్తిగా పరిచయం లేదు. అయినా శ్రీ లోకనాథంగారి రచనను బాగా ఆకర్షించింది జ్ఞానమూర్తి, సచ్చాంత తేజోపుంజము దిక్కులకు, కాలానికి అతీతమైన దీప్తి ఆద్యంతరహితము అనంతవ్యాప్తము అయిన ఆదిశక్తిని ఉపాసించి, రచనానైపుణ్యాన్ని పెంపొందించుకొన్న సాహిత్యమూర్తి శ్రీ లోకనాథంగారు.

డెబ్బది రెండు మేళకర్తలను యిముడ్చుకొని, తదనుగుణమైన రాగతాళములతో ఆరోహణ, అవరోహణల నిర్దేశాలతో సర్వాంగ సుందరముగా దిద్దితీర్చబడిన కళాఖండ మీ గ్రంథము.

సంగీతం ఒక అత్యద్భుతమైన కళ. ఒక ఉత్తమమైన కళ. లౌకిక రాగద్వేషాలకు తలవంచి, జీవిత పరమార్థాన్ని విస్మరించిన జీవిని మేల్కొల్పి సత్యభావనాపన్నమైన ఆధ్యాత్మిక పథంవైపు పయనింపచేసే మహత్తరమైన శక్తి ఈ సంగీతంలో అంతర్వాహినిగా ఉంటూ ఉన్నది. అట్టిమార్గాన్ని ఎన్నుకొని శ్రీ లోకనాథంగారు తనలోని జీవుని ఆవేదనను ఆర్తిని, అమ్మవారి గురించిన స్తోత్రాన్ని, ఆధ్యాత్మిక భావ సరళిని ఎంతో నైపుణ్యంతో, కళాత్మక హృదయంతో ఉటంకించినారు.

భావప్రకటనలో చక్కని ఔచిత్యాన్ని పాటించినారు. మధురమైనభావాలను మధురపదగుంభనంతో, సున్నితమైన భావాలను, సున్నితమైన అలతి అలతి పదాలతో, అచ్చ తెనుగున అందంగా అమర్చియున్నారు. అమ్మవారి వివిధ రూపాలను పవిత్రమైన భక్తిభావం విరిసెటట్లు వర్ణించి యున్నారు. రచనలో సర్వత్ర రచయిత వంచితుడనే సత్యంకొట్టవచ్చినట్లు కనబడుతూ ఉన్నది. సమకాలీన సమాజం చిత్రణ చక్కగా చోటుచేసుకొన్నది. 51 కృతిలో చరణంలో రెండవభాగం చూడండి

"పగలతో, రగిలెడి సెగలపొగలతోడ
వగలలో నీసంతు రగిలిపొగులుచుండ
ఏమి ఆనందమును ఈవుపొందుచున్నావు
ఏమిసౌభాగ్యాల నీవుకల్పించి యున్నావు

57 వ కీర్తనలో

"నీదుసంతు వంతలద్రుంగి
ఆదుకొనెడిజనని వీవు"

చూడండి -ఇందులో జగజ్జనని ప్రేమాంతరంగం ఎంతచక్కగా వర్ణించబడిందో-

59 వ కీర్తన "ఏమి జూచి పెళ్ళాడితివి ఓ హైమవతి"లోని ఈశ్వరుని గూర్చిన వివరాలు ప్రాచీన రచనలనుజ్ఞప్తికి తెస్తాయి.

తరువాత కీర్తనలోని "దానవత్వపుమారణాగ్నికి మంట లెగసెను మింటినంటుచు మానవత్వము మంటగలసెను మనుజులందున మమతతొలగెను" చరణాలు సమకాలీన సాంఘిక దుస్థితికి అద్దంపట్టినట్లున్నది

"చిరుచేపల - పెనుచేపలు
మ్రింగురీతి జనులు వరలిరి
అణగారిన దళితజనముల
శ్రమను దోచుక తినగసాగిరి"

అని కవిగానం చేసినప్పుడు శ్రమదోపిడికి గురియయ్యే దళితుల దీన గాథలు స్ఫురిస్తాయి.

61 వ గేయాన్ని చదువుచున్నప్పుడు అన్నమయ్య పాడిన ప్రసిద్ధపదము "బ్రహ్మకడిగిన పాదము" స్మరణకువస్తున్నది.

అష్టలక్ష్మిస్తుతి యుతమైన నవరాగమాలిక హృదయంగమంగా సాగింది. భక్త్యంజలి ఘటిస్తూ శ్రీ లోకనాధంగారు
"శ్రీగౌరీ కరుణ మనస్సున నిండగగీర్వాణపు రీతులునర్తనచేయగా గానామృత వాహినీనినదముల్ నాదంబుగా వెలయుగాత" అనే రచన చివరపేర్కొన్నది అక్షర సత్యమై అలరుగాత —

కార్వేటినగరం. పి. వి. అరుణాచలం
1—6—94

దైవజ్ఞరత్న పార్నంది అన్నదాన భట్లు PUNGANUR
జ్యోతిష పండితులు & దేవీ ఉపాసకులు
గాయత్రీ దృగ్గణిత జ్యోతిషాలయం,
పుంగనూరు - 517 247, Date..................

# అభిప్రాయం

తాను తరించుటే కాక !

లోక కళ్యాణంకోసం శ్రమించిన మధురకవి శ్రీ లోకనాథంగారు ధన్య జీవులు. ఈ రాగి రస రంజని పొత్తములోని ప్రతికీర్తనను శ్రద్ధతో చదివితిని. సాహిత్యమపి సంగీతం ! సంగీత మపి సాహిత్యం అనునార్యోక్తి వృథాకా లేదు ! "సహజ పండితుడు" పోతనా మాత్యుడన్నట్లు" కొందరకు తెనుగు గుణమగు ! కొంద:కు సంస్కృతంబు గుణమగు ! నేనందర మెప్పించెదను అని తెనుగున భాగవత రచన ప్రారంభించారు కదా !

ఆదేలాగున మా లోకనాథంగారు ఈ కావ్యములో సంగీత సాహిత్య! ములతోనేకాక, శ్రీ త్యాగయ్య, శ్రీ అన్నమయ్యలను మించిపోవాలని చేసిన కృషివృథాకాలేదని చెప్పాలి.

అమ్మా ! నను బ్రోవుముతల్లీ ! శాశ్వత పర సౌఖ్యములనిచ్చి ! అంటూ ! ఇహములో నిరంతరము నీధ్యాసతప్ప ఏపాపమెరుగనమ్మా ! అని హృదయములో శ్రీదేవిని ప్రతిష్ఠించుకొని రచన సాగించినట్టు అవగత మౌతుంది ! ఈ కవిధన్య జీవికదా !

శాస్త్రసంగీత జ్ఞానమున్న ప్రతివారు పుస్తకమెత్తి పేజీ త్రిప్పగనే రాగ, తాళ, మేళ, ఆరోహణ, అవరోహణములతో సహా ప్రస్ఫుటముగా

P. T. O.

గుర్తించి రసరంజకముగా వ్రాసిన ప్రతిపాటను శ్రద్ధతో ఆలాపన చేసి నిర్మల మనసుతో పాడుకోగలరు! పారవశ్యములో మైమరచి పోగలరు!

మంజులమనోజ్ఞమైన ఈ రాగ రస రంజని పుస్తక రచయితను నేను బాగుగా నెరుంగుదును! నిరాడంబరులు, నిరంతర ఆధ్యాత్మిక చింతనా పరులు, ఇతరుల మన సెరింగి సమయ స్ఫూర్తిగా మసలుకొనుటలో చతురులు! ఎన్నో పుస్తకములు వ్రాసినవారు! ఇంకనూ వ్రాయువారు మంచి మనసున్న మనిషి మధురకవి బిరుదాంకితులు.

ఈ రాగ రస రంజని సంగీతపాఠకులకు, సాహిత్య పిపాసకులకు, నిరంతర దేవి ఉపాసకులకు సర్వులకు ప్రార్థన గీతాము జరికదా! పండిత పామర సంగీత విద్వాంసులారా ఇంకాచూస్తారేం! తెరవండి పుస్తకాన్ని మీకే అర్థమాతుంది.

పార్నంది అన్నదాన శాస్త్రి

"సంగీత జ్యోతి-గాన సుధాసాగర"
హెచ్. ఎం. వైద్యలింగ భాగవతర్, 11—6—94
13–158 ఈశ్వరగుడి వీధి,
చిత్తూరు - 517 001

పరమ మిత్రులైన కవితిలకం శ్రీ ఇరువారం లోకనాథంగారు మా సహోపాధ్యాయులుగా పి. సి. ఆర్. జూనియర్ కళాశాలలో సుమారు 5,6 ఏండ్లు కలసిమెలసి యుంటిమి. ఆకాలంలోనే వారి కవిత్వమును గూర్చి చాల ఆశ్చర్యపడేవాణ్ణి, అప్పుడప్పుడు కర్ణాటక సంగీతాన్ని గూర్చి సంప్రదించేవారు వారి సంగీతజ్ఞానం గురించి నాకు పరమానందం కలిగేది. వారి యొక్క సంగీత సాహిత్య రచనను గూర్చి "తమిళంలో" "కట్రారై కట్రారే కాముఱువర్" అను సామెతగలదు. అనగా పండితుని పండితుడే అభిమానించును "అని అర్థం. "కట్రారుక్కు చెన్రయిడమెల్లాం చిరప్పు" "అనగా పండితుడు అన్నిచోట్ల గౌరవింపబడును. శ్రీ లోకనాథంగారి సంగీతమును గూర్చిగాని కవితా పాండిత్యాన్ని గూర్చిగాని నేను చెప్పడం 'సూర్యునికి కర్పూరహారతి చూపి నట్లేయగును. వారియొక్క డబ్బై రెండు మేళకర్తల కవిత్వాన్ని గూర్చి ఆది శక్తి తన చేతనున్న ప్రతి అక్షరంలో పద్మమకరందం పోడిని చల్లి ఆశీర్వదించి యున్నది. ఇటువంటి ఆశీస్సులు పొందిన సంగీతరాగ భావ మిళితమైన కీర్తనల రచనలకు నాయొక్క ప్రణామములను తెలియ బరుచుచున్నాను. భావి సంగీత కళాకారులకు వీరి రచనలు దారిని చూపు వెలుగువలె వ్యాపింపగలదని నాకు పరిపూర్ణ నమ్మకం. ఇది లోకనాథం రచనగాదు.

శ్రీదేవి యొక్క వాక్కు అంతర్వాణిగా మైకులో మాట్లాడినట్లు లోకనాథంగారి, మూలముగా వెలువడినవే అని నా నమ్మకం ఈ కీర్తనలు ప్రతి పదములోను శ్రీదేవి శక్తిస్వరూపమే గోచరమౌతున్నవి, అట్టి సంగీతజ్ఞులు, భక్తిపరులైన శ్రీ లోకనాథంగారు పరిపూర్ణ ఆయురారోగ్య భాగ్యాలతో వర్థిల్లాలని ఆశీర్వదిస్తూ ఆశక్తిస్వరూపిణియైన మాతృ మూర్తిని ప్రార్థిస్తున్నాను.

హెచ్. ఎం. వైద్యలింగ భాగవతర్

# తొలి పలుకులు

ఇప్పటికి పదేండ్లకు పూర్వం నేను రచించిన "శ్రీనివాస రాగమాలిక" సంకీర్తనలను తిరుమల తిరుపతి దేవస్థాన ఆర్థిక సాయంతో ముద్రించితిని. "వ్యాకరణ కేశరి, మహాకవి" పూజనీయులు నైన కీ. శే. శ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మగారా గ్రంథమును చదివి మెచ్చుకొని "అదేవిధముగా జగన్మాత పరాశక్తిని గూర్చి 72 మేళకర్తలలో 72 కీర్తనలు వ్రాయుమని ఆదేశించిరి. వారు జీవించి యుండగా పదేపదేనన్ను హెచ్చరించుచునే యుండిరి. సాహితీ మిత్రులు "ప్రజాకవి" శ్రీయం ఆర్. చంద్రా గారును అనేక పర్యాయములు హెచ్చరించిరి. కార్యభారమును, దుర్బలత్వము కారణముగా చాల దినములు వ్రాయలేక పోతిని. చివరకొక నాడు శ్రీయం. ఆర్. చంద్రాగారు కోపించి నిష్ఠురోక్తులాడిరి. జగన్మాత అనుగ్రహము వలన ఆ రాత్రియే ఈ "రాగ రస రంజని" కీర్తనలకు శ్రీకారమొనరించితిని. అది మొదలు ఆపరంజ్యోతి కృపా కటాక్ష వీక్షణాలతో డబ్బైరెండు పాటలను వ్రాసి పూర్తిగావించితిని, ఆ కీర్తనలకు రాగ తాళములను, మేళకర్తలను, ఆరోహణావరోహణ స్వరములను నిర్ణయించుటలో ప్రముఖ సంగీత విద్వాంసులు, నా సహోపాధ్యాయులును, మైసూరు మహారాజా శ్రీ శ్రీ శ్రీ చామరాజ ఉడయార్ ఆస్థాన సంగీత విద్వాంసులుగా నుండిన శ్రీహరికేశ నెల్లూర్ ముత్తయ భాగవతార్ కుమారులు గాన కళాసాగర "శ్రీహెచ్. ఎమ్. వైద్యలింగ భాగవతార్ గారు తోడ్పాటు నందించుటే గాక వారి అమూల్య అభిప్రాయములను కూడ వ్రాసి యొసంగిరి.

పిదప నీ గ్రంథమును ముద్రించు విధమును గూర్చి ఆలోచించితిని. ప్రముఖన్యాయవాది శ్రీ ఆర్. ఎస్ వి నరసింహ రాజు గారును, ఎస్. వి. విశ్వవిద్యాలయం, కళాశాల ప్రిన్సిపాల్ గారైన శ్రీ పి వి అరుణాచలంగారును ఈ గ్రంథమును చదివి తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సాయం పొందుమని సలహానిచ్చుటే గాక తగిన సహాయ సహకారములనందించిరి.

అంతే గాక ఈ గ్రంథమును గూర్చిన అభిప్రాయములను వ్రాసి యొసంగిరి వారికి నేనెంతయు కృతజ్ఞుడను. టి టి డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారును శ్రీ డి పి ఎల్ ఎన్ మూర్తి ఎపాలక మండలి యును, చేర్మన్ చెంగల్ రెడ్డి గారును, నిపుణుల కమిటియు ఈ గ్రంథమును పరిశీలించి ఆర్థిక సహాయంగా రూ. 7,437/– మంజూరు గావించిరి. వారికందరికి నా కృతజ్ఞతాంజలులు.
కాగితముల ధర పెరిగిపోవుట వలన ముద్రణా ఖర్చులు అధికమగుట వలన దేవస్థానంవారు అందించిన సగము అర్థికసాయము రూ. 3,716-50లు గ్రంథ ముద్రణకు చాలనందున కొంత యిబ్బంది పడితిని.

అట్టి సమయములో సాహిత్యాభిలాషులు శ్రీమతి కె కామలక్ష్మి గారును, సాహితీ మిత్రులు శ్రీ వి కృష్ణయ్య (Rtd. Asst. Engineer) గారును, డా॥ సి. మధుసూదన్ రెడ్డి (మాపాక్షి) గారును, మహర్షి విద్యా మందిర్ ప్రిన్సిపాల్ శ్రీ జి రాజేంద్రరెడ్డి గారును, శ్రీ వళ్ళీభవన్ ప్రొప్రైటరు శ్రీ లోకనాథన్ గారును, జయచంద్ర రైతుడిపో యజమాని శ్రీ జయచంద్రారెడ్డి గారును, యథోచితంగా ఆర్థిక సాయమునందించి ఆదుకొనిరి. వారికెల్లరకు నా హృదయపూర్వక నమోవాచము లర్పించుకొనుచున్నాను.

ఈ గ్రంథమునకు ప్రోత్సహించిన సాహితీ మిత్రులందరికి నా వందనములు కాళికోపాసకులు, కార్తాంతరికులు, గాయత్రి జ్యోతిషాలయ నిర్వాహకులు సాహిత్యాభిలాషియు నైన శ్రీ పార్నంది అన్నదానభట్లు గారు పుంగనూరు కాళికాలయమున నీ గ్రంథమునకు పూజాదికములు గావించి గౌరవించుటేగాక గ్రంథమును గూర్చి తన అభిప్రాయములను వ్రాసిపంపిరి. వారికి నా హృదయపూర్వక వందనముల అర్పించుకొనుచున్నాను. నా యీ సంకల్పమునకు ముఖ్య కారకులైన "ప్రజాకవి" శ్రీ యం ఆర్ చంద్ర గారికి కృతజ్ఞతాంజలి ఘటిస్తున్నాను.

ముద్రణాలయమున కార్యభార మధికముగానుండినను ఈ గ్రంథమును సర్వాంగ సుందరంగా ముద్రించి సకాలములో అందించిన నాగరత్న ప్రింటర్స్ యజమాని శ్రీ పి. బాలయ్య గారికి వారి సిబ్బందికి నా కృతజ్ఞతలర్పించుకొంటున్నాను.

బుధజన విధేయుడు
ఇరువారం లోకనాథం

# శ్రీ శక్తి గణపతిం భజేహం

మేళకర్త : 29 రాగము : హంసధ్వని

ధీర శంకరా భరణము తాళము : రూపకం

ఆరోహణము : సరిగపనిస

అవరోహణము : సనిపగరిస

చ ర ణ ము

1. శ్రీ శక్తి గణపతిం భజేహం - అహరహం
భక్తాళి-పోషకం భక్తిముక్తి కారకం ॥శ్రీ॥

2. జయ లేఖనీ కరం జయ పుస్తక లేఖకం
భవభయ విదూరం భక్త భృంగ మందారం ॥శ్రీ॥

3. సిద్ధి బుద్ధి కళత్రకం క్షేమ లాభ పుత్రకం
జంబూ ఫలసార భక్షకం మోదకప్రియ మోదకం ॥శ్రీ॥

4. దేవాది దేవ పూజితం - దీన జనాళి పోషితం
దివ్యాతి దివ్య సేవితం - దివిజ గర్వ భంజితం ॥శ్రీ॥

5. సకల విద్యా కారకం - నిఖిలాగమ సారకం
ఓంకార మంత్ర రూపకం - ఉన్నతోన్నత భావకం ॥శ్రీ॥

# కరుణించి బ్రోవుము కనకాంగి

మేళకర్త : రాగము : కనకాంగి
కనకాంగి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస
అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

కరుణించి బ్రోవుము కనకాంగి
ఈరేడు లోకాల జీవుల నెల్లను ॥క॥

చరణము

1. వేరెవరు లేరమ్మ - నీసాటి వేల్పులు
సారెసారెకు నిన్నె - తలతు రీజగతి
సిరి సంపదలిచ్చు - శ్రీ మహాలక్ష్మి
మురిపించి పాలించు - మాకదే రక్ష ॥క

2. నిత్య మంగళ రూపి - నిత్య సత్య స్వరూపి
మిథ్యా ప్రపంచంబు - తథ్యముగ జూపి
అత్యాశ కల్పించి - ఆరడుల కల్గించి
అమితానంద మొందంగ సరియౌన ॥క॥

3. కనక మహాలక్ష్మి - కామితార్థ ప్రదాయి
మానసంబున నిన్ను - మరిమరి ధ్యానింతు
మనుజాళి వెతలెల్ల - మాయంగ జేసి
కనుమమ్మ - చల్లనిచూపుల మమ్మెల్ల ॥క॥

# శ్రీ వాగ్దేవతా :- శ్రీ మహాశ్వేతా !

మేళకర్త : 2　　　　　　　　రాగము : శ్రీమణి

రత్నాంగి　　　　　　　　　తాళము : ఆది

ఆరోహణము : సరిగ పదస

అవరోహణము : సనిదప గరిస

పల్లవి

శ్రీ వాగ్దేవతా ! - శ్రీ మహాశ్వేతా !
భావాంబర వీధి - విహరించు ఆదిత్యా !　　॥శ్రీ॥

అను పల్లవి

పలుకుల జనయిత్రి - పరమేష్ఠి వరపత్ని
కేలికల పుస్తక - జపమాలా ధారిణి　　॥శ్రీ॥

చరణము

1　నిరతమ్ము మదియందు స్మరియించు వారికి
హరియింతు వజ్ఞాన తిమిరమ్ము నైధాత్రి
సరస సంగీతమ్ము సాహిత్య సరణులను
కరతలామలకమ్ము గావించు జనయిత్రి　　॥శ్రీ॥

2.　అఖిలాగమ వేద్య అమరేంద్ర సురవంద్య
నిఖిలలోక పునీత కలహంసముని మాత
కోకనదాసనీ కోమలీ వాగ్దేవి
సకల కళానిధివి శారదా నమ్రోవు　　॥శ్రీ॥

# అఖిలాండేశ్వరి - అన్నపూర్ణేశ్వరి

మేళకర్త : 3 రాగము : గానమూర్తి

గానమూర్తి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

అఖిలాండేశ్వరి - అన్న పూర్ణేశ్వరి
భవతి బిక్షాం దేహి - భవతి భవతి ॥అ॥

చరణము

1. భువన జీవన దాత - సశ్య శ్యామల ఛరిత
భుక్తి నొసగెడి మాత - విమల జీవన చరిత
వినుతింతు నోరార - ప్రణుతింతు భక్తితో
సకల జీవుల క్షుత్తు - బోకార్తు వీవనుచు ॥అ॥

2. సకల విద్యా దాయిని - నిఖిలాగమ రూపిణి
సంగీత సాహిత్య నాట్య వినోదిని
లోకాల చీకటుల చీకాకుగా జేసి
జ్ఞానామృత మొసంగు జ్ఞానాంబ ప్రణుతింతు ॥అ॥

# కరుణామయీ ! కాత్యాయనీ

మేళకర్త : 4 రాగము : భానుమతి

వనస్పతి తాళము : ఆది

ఆరోహణము : సరిగరి మపస
అవరోహణము : సనిధప మగరిస

పల్లవి

కరుణామయీ ! కాత్యాయనీ
వరదాయిని - అరుణచంద్ర నయనీ ॥క॥

చరణము

1. నీ సాటి వేల్పులీయిలలోన లేరమ్మ
నా పాట్ల జూచి నను బ్రోవంగ రావమ్మ
పరిదేవనము సేయ పాలింప వేమమ్మ
పరిహాస భాజనుగ ననుజేయ సరియౌన ॥క॥

2. కలలోన నైనను మెలకువ నైనను
ఇలలోన జీవుల కలసినప్పుడైనను
కలిలోన దీనాళి కాపాడు వేల్పువని
తలపున సతతమ్ము తలచుచు నుందును ॥క॥

3. సురలను పాలింప నారాయణి యౌచు
భీకరు మహిషుని పీచమ్ము నణచితివి
తారకాసురు జంప పార్వతిగ జన్మించి
షణ్ముఖుని జన్మకు కారణ మైతివి ॥క॥

# అమ్మా ! యని నిన్నుపిలువ

మేళకర్త : 5 రాగము : పూర్వసింధు

మానవతి తాళము : మిశ్రచాపు

ఆరోహణము : సరిగమ పసనిస

అవరోహణము : సదపమ దమగరిస

చరణము

అమ్మా ! ..............అమ్మా...............

1. అమ్మాయని నిన్ను పిలువ
అనురాగము జూపనా !
ఆదరించి కరుణ జూపి
అరమలను దీర్చవా! ॥అ॥

2. అమృతమే ఒసగుదువో
గరళమే యిత్తువో
బేలనైన నీ బిడ్డపై
పన్నీటినె చల్లుదువో ॥అ॥

3. పాలముంచినా నీవె
నీట ముంచినా నీవె
దీనుని మొఱ నాలకించి
దైన్యమును బాపవా ॥అ॥

# ఆదరించి బ్రోవుమమ్మ

మేళకర్త : 6 రాగము : తనుకీర్తి

తానరూపి తాళము : ఆది

ఆరోహణము : సరిమపనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఆదరించి బ్రోవుమమ్మ
ఆదిశక్తి శంకరీ ॥ఆ॥

చ ర ణ ము

1. సకల లోకపావని సదా నిన్నె సేవింతును
నిఖిల జగతి నీదుకీర్తి దిగంతాలు మారు చెలగ
శంఖమూది చాటింతును సంకల్పము సాధింతును
చరణమంటి శరణంటిని శరణు శరణు శర్వాణి ॥ఆ॥

బ్రహ్మ మొదలు వేల్పులెల్ల భక్తితోడ పూజసేయ
మొఱల వినుచు వరములిచ్చు మొదటి వేల్పు నీవెతల్లి
భక్తులెల్ల భక్తితోడ బహురీతుల ప్రణుతి జేయ
పరాకేల తల్లి నీకు పాడి యౌనా! మోడి సేయ ॥ఆ॥

మేళకర్త : 7 రాగము : గౌళ చంద్రిక

సేనాపతి తాళము : త్రిశ్రగతి ఏకతాళం

ఆరోహణము : సరిమ పదస

అవరోహణము : సనిదప గరిస

పల్లవి

సంత సాన ఏల - ఇంత మేల మేల

సంతు గాన నీకు - పంత మేల నమ్మా ॥సం॥

అను పల్లవి

వంతలందు మునిగి - చింతలందు క్రుంగి

వంత తోడనున్న - నన్ను బ్రోవు మమ్మా ॥సం॥

చరణము

మంత్ర తంత్రములను - మహితపూజ జేసి

మహిమ లెన్నొబడయ - మాంత్రి కుడను గాను

ప్రేమభక్తితోడ - నేమముంచి కొలుతు

శామి శార్థ దాయి - హిమగిరి తనయి ॥సం॥

# కదంబ వనవాసప్రియే

మేళకర్త : 8 రాగము : భూపాలము

హనుమత్తోడి తాళము : త్రిపుట

ఆరోహణము : సరిగ పదస

అవరోహణము : సదప గరిస

## పల్లవి

కదంబ వనవాసప్రియే - భక్తాళి
హృదంబుజ వాసప్రియే - మదంబ - చిదంబర జ్యోతిప్రకాశే ||క||

## చరణము

1. దుర్గమము నినుజేర దుర్గామహాకాళి
మార్గమ్ము జూపవే శ్రీమహేశ్వరీ తల్లి
త్రిగుణాత్మవు నీవు త్రిగుణాతీతవు నీవు
త్రిపురాసుర సంహారు త్రిశూలంబును నీవు ||క||

2. సింధూర తిలకే - సింధూర వసనే
సింహేంద్ర మధ్యమే సింహేంద్ర వాహనే
కుంకుమ రాగ రంజితే కుంకుమార్చన శోభితే
కువలయానంద మందార సుమ మాలా ధారిణే ||కద||

# నిన్నే నమ్మితి

మేళకర్త : 9 రాగము : పూర్వ్యఫరజు

ధేనుక తాళము : రూపకం

ఆరోహణము : సమగమదనిస

అవరోహణము : సనిదప మగరిస

చ ర ణ ము

1. నిన్నే నమ్మితి
నిన్నే కొలిచితి
సన్నుతి జేసితి - సావిత్రి
మన్ననతో నను
కన్నుల పాపగ
మిన్నగ గావుము - సావిత్రి ॥ని॥

2. దానవ భంజని
ధరణీ నిరంజని
భవ భయ తారణి - సావిత్రి
ఇభ రాజ గమనీ
అభయ ప్రదాయిని
శుభ యోగ దాయిని - సావిత్రి ॥ని॥

3. గాయత్రి వాసిని
సవితృ రూపిణి
చంద్రార్క నయనీ - సావిత్రి
రవి కోటి భాసిని
కుంకుమ పూజని
కోమల గాత్రిణి - సావిత్రి ॥ని॥

# గణ నీయ మగు మహిమ

మేళకర్త : 10 రాగము : నిరంజని

నాటకప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదస

అవరోహణము : సనిదపమగరిస

పల్లవి

గణనీయ మగు మహిమ
గణుతింప నా తరమ ॥గ॥

అను పల్లవి

అగణిత గుణసాంద్ర - నిగమాగమ వంద్య
అఖిల లోకారాధ్య - అనంత శక్తి స్వరూప ॥గ॥

చరణము

హ్రీంకార నినాద - ఓంకార రూపిణి
హ్రైంకార నాదాన - శ్రీచక్ర వాసిని
ఓంకార హ్రీంకార - హ్రైంకార మహనీయ
బీజాక్షర మూర్తి - మహిమాన్విత జ్యోతి ॥గ॥

# సామగాన వినోదిని

మేళకర్త : 11 రాగము : కౌమారి

కోకిలప్రియ తాళము : రూపకం

ఆరోహణము : సగమ పదస

అవరోహణము : సనిదప మగరిస

చరణము

1. సామగాన వినోదిని
ప్రేమామృత వాహిని
కామి తార్థ దాయిని
కమల గర్భ ప్రమోదిని ||సా||

2. సకల విద్యా దాయిని
నిఖిలాగమ వాసిని
లోకవందిత పావని
కుంకుమ రాగ శోభిని ||సా||

3. వీణా పుస్తక పాణిని
విమ జపమాలా హస్తిని
వినుత సిత వస్త్ర ధారిణి
విధి జిహ్వాగ్ర నివాసిని ||సా||

# అపరాధముల మన్నింపుము

మేళకర్త 12 రాగము : రౌప్యనగము

రూపవతి తాళము : మిశ్రజాతి జంపె

ఆరోహణము : సమపదనిస

అవరోహణము : సనిదపమగరిస

పల్లవి

అపరాధముల మన్నింపుము
కృపజూపి నన్నేలుము - జగజ్జననీ ॥అ॥

చరణము

1. అపవాదుల బో కార్చుము
అప శబ్దము రానీకుము
అప మార్గము పోనివ్వక - నను
అపరాజితుగా జేయుము ॥అ॥

2. జపతపమ్ముల సేయగ నేరను
ధూప దీపము లేనొసగ లేను
భక్త్యంజలి ఘటియించుచు - నిను
భక్తితో నే భజియింతును ॥అ॥

3. భవ సింధువు దాటింపను
నావగ నిను నే నెంతును
భవి తవ్యము తలచుచు - నే
భువనేశ్వరి పూజింతును ॥అ॥

# రాజ రాజేశ్వరి - రాజిత సుగుణాకరి

మేళకర్త : 13 రాగము : గీతప్రియ

గాయకప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సదప మగరిస

పల్లవి

రాజ రాజేశ్వరీ - రాజిత సుగుణా కరి
రాజీవ లోచని - త్రిజగజ్జన పాలనీ ॥శ్రీరా॥

అను పల్లవి

సింహరాజ వాహనీ - సింధూర తిలక శోభినీ
సితాంబుజ నయనీ - శ్రిత జనాళి పోషణి ॥శ్రీరా॥

చరణము

1 మహిషాసుర మర్దనీ - మహిత లోక పావనీ
ఇహాపర సుఖదాయినీ - అహరహ సంసేవనీ
త్రిశూల ఖడ్గ ధారిణి - త్రినేత్ర జ్వాలా జ్వాలిని
భక్తిముక్తి కారణి - భవ బంధ విమోచనీ ॥శ్రీరా॥

2. నమ్మిన భక్తాళి నెల్ల - అమ్మగ గాచు తల్లి
ఇమ్మహి దీనాళి కెల్ల - ఏడుగడవు నీవె తల్లి
నోములెల్ల నోచువారి - కామితమ్ము తీర్చు తల్లి
సోమ శేఖరుని రాణి - సుజనాళికి కల్ప వల్లి ॥శ్రీరా॥

# ఏలదయ రాదు ?

మేళకర్త : 14 రాగము : వసంత ముఖారి

వకుళాభరణము తాళము : రూపకం

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఏల దయరాదు ? - పరాకేల నీకు
నన్నేల దయరాదు నీకు? ॥ఏ॥

చరణము

1. మేల మాడ నేల నమ్మా
జాల మేల నన్ను గావ
జాలి గొనుము జేలనమ్మా
బాలవేగ కావరమ్మా ॥ఏ॥

2. కాల గమన జాల ముందు
కాల మెల్ల చిక్కు- వడితి
నలువ నుదుట నేమి వ్రాసెనో
తెలియ రాదె దాట తరమా ॥ఏ॥

# మేలుకో నా తల్లి మేలుకొనవమ్మ

మేళకర్త : 15 రాగము : భౌళి

మాయామాళవ గౌళ తాళము : ఖండచాపు

ఆరోహణము : సరిగపదస

అవరోహణము : సనిదప గరిస

చ ర ణ ము

1. తొలి ప్రొద్దు పొడిచింది - తెలతెల్ల వారింది
అరవిరి సొబగుల - అరవిందం విరిసింది
మేలుకో నాతల్లి - మేలుకొనవమ్మ
మేలుకొని మేలుకని - మమ్మేలుకొనవమ్మ ॥మే॥

2. సుమ సుగంధమ్ము - గాలిలో కలిసింది
చల్లని తెమ్మెరలు - సువాసనల చల్లింది
నిద్రాణ మేలమ్మ - నీకేల యీ నిదుర
నిర్ణిద్ర కిదినీకు - సమయమ్ము లేవమ్మ ॥మే॥

3. కస్తూరి గంథమ్ము - పసుపు కుంకుమలు
అచ్చర భామినులు - అమరించి తెచ్చారు
అభ్యంగన స్నాన - మాడంగ లేలెమ్మ
శుభ్రవసనము దాల్చి - శోభింప వమ్మా ॥మే॥

P. T. O.

4. బృందారకు లెల్ల - బృంద సంకీర్తనల
భజియించు చున్నారు - భవానీ వినవె
తూరుపు దిక్కున అరుణ రాగం బలమె
నుదుట తిలకము భాతి - భానుండు పొడమె ॥మే॥

5. కల కూజితమ్ముల - పక్షుల గుంపులు
మేల్కని మేతకై - ఎగుర సాగినవి
మేలుకో నాతల్లి - మేలుకొన వమ్మ
మేలుకొని మేలుకని - మమ్మేలు కొనవమ్మ ॥మే॥

# శ్రీ చక్రవాసిని

మేళకర్త : 16 రాగము : చక్రవాకం

చక్రవాకం తాళము : జంపె

ఆరోహణము : సరిగమ పధనిస

అవరోహణము : సనిధప మగరిస

పల్లవి

శ్రీ చక్రవాసిని - శ్రితజన పోషణి
చిన్మయా వాసిని - భక్తాళి తోషణి ॥శ్రీ॥

చరణము

1. నాద బిందు కళాతీత స్వరూపిణి
వేదమంత్ర మహిమాన్విత వాణి
నారదాది మునిభృంగ సంకీర్తని
నవ్యభావ గగన విస్తృత విహారిణి ॥శ్రీ॥

2. సత్య స్వరూపిణి - సత్య నివాసిని
నిత్య సంసేవని - నిఖిల లోక జనని
నిగమాగమ రూపిణి - నిర్మల హృదయ వాసిని
జగదోద్ధారిణి - జగజ్జన సంపూజని ॥శ్రీ॥

# మాయా మోహినివా!

మేళకర్త : 17 రాగము : సూర్యకాంతం

సూర్యకాంతం తాళము : జంపె

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

మాయా మోహినివా! మమ్మేలెడి మాతవా!
నాకేమి తెలియదు - నీవైన తెల్పవె ||మా||

చరణము

1. మిథ్యాప్రపంచంబు - తథ్యమని చూపెదవు
మధ్యలో నన్నిటిని - మాయంబు చేయుదువు
బుద్బుద ప్రాయమగు - భువన జీవనమును
అద్భుతమగురీతి - అలరింప చేయుదువు ||మా||

2. మహానీయు లెందరో - మహిని పుట్టిన ఘనులు
కాలగతి నెదురొడ్డి - నిలచి మనియున్నార
వారల పేరైన తలచు - వారలు గలర
మేరమీరిన వారి దర్పమ్ము నిలిచేన ||మా||

3. అండ పిండ బ్రహ్మాండ ఖాండము లెల్ల
అఖిల సురాసుర ఉరగాళులవి యెల్ల
అర్క-చంద్రగగన నక్షత్ర పంక్తులవి యెల్ల
నీకను సన్నల నిలచి యున్నవి తల్లి ||మా||

# నీ సుతుడ నేగాన

మేళకర్త : 18 రాగము : సింహాళము

పాట కాంబరి తాళము : జంపె

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదని పమగరిస

పల్లవి

నీ సుతుడ నేగాన - నిఖిల లోక పావని

నిమిష మోర్వగలనా - భవాని ॥నీ॥

అనుపల్లవి

దేవాది దేవ భూదేవ నుతుల గొను - రా

జీవాక్షి శ్యామలాంబ ॥నీ॥

చరణము

సత్యంబు పలుక లేనా! - నిత్యంబు కొలువ లేనా!

అత్యుత్సాహమున లేనా! - నినుధ్యానింపగ లేనా!

నిత్యోత్సవంబుగల నీకునే సుతుడ గానా!

మిథ్యాజగమును నేను - తథ్యమని నమ్మినానా! ॥నీ॥

# విన్నపా లాలింపవా

మేళకర్త : 19 రాగము : చిత్రరంజని

ఝంకార ధ్వని తాళము : జంపె

ఆరోహణము : సరిగరిగమపద

అవరోహణము : నిదపమ రిగరిస

పల్లవి

విన్నపాలాలింపవా :- నా
వీనుల విందుగ భాషింపవా ॥వి॥

చరణము

1. కనులలో కారుణ్య - ఝల్లులు కురియంగ
కనుమమ్మ కామాక్షి - చల్లనగు చూపులను
వినుతింతు సతతమ్ము - విబుధులు పొగడంగ
వినవమ్మ నామనవి - వికసిత కమలాక్షి ॥వి॥

2. సత్యమ్ము, నిత్యమ్ము - సత్వమ్ము సకలమ్ము
సకల జీవరాశి - ఈరేడు లోకాలు
నీ కను చూపుల - చలియించు చుండును
ఒక క్షణము కనుమూయ - ఇక లేదు ఈజగతి ॥వి॥

# వినోదమా జగదంబ

మేళకర్త : 20 రాగము : హిందోళము

భైరవి తాళము : ఆది

ఆరోహణము : సమగమ దనిస

అవరోహణము : సనిద మగస

పల్లవి

వినోదమా జగదంబ నీకిది
వినోదమా ॥వి॥

చరణము

1. మోద ఖేదముల కల్గింతువు
వేదనాభరితుల గావింతువు
వేద వేద్యుల నాట పట్టింతువు
విధి లిఖితమ్మని తెల్పెదువు ॥వి॥

2. దర్పిత దురహంకార దుష్టులను
అల్ప బుద్ధి మతి మాంద్యుల సేతువు
అర్పిత తను ధన త్యాగ ధనులకు
కీర్తి వెన్నెలల కాయింతువు ॥వి॥



# ఇభరాజ గమని - అభవుని రాణి

మేళకర్త : 21 రాగము : కీరవాణి

కీరవాణి తాళము : జంపె

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఇభరాజ గమని – అభవుని రాణి
శుభగాత్రి జనని - అభయ ప్రదాయిని ॥ఇ॥

చరణము

1. భవ సాగరము నీద - బహు బాధ లోర్చి
నెవ్వగల కడతేర - నే దారియును లేక
దివ్యాతి దివ్య ప్రభావ విలసిత నిన్నునే
నావగా నెంచితిని - నావగల కడదేర్చ ॥ఇ॥

2. కడగండ్ల నెల్లను - కడదేర్తు వీవని
కడుభక్తి కొల్చితి - మోడిసేయకు మమ్మ
ఈ రేడు లోకాల - కేడుగడ వీవని
వేడుకొంటి నమ్మ - వేవిధాల భజించి ॥ఇ॥

3. అగణిత గుణసాంద్ర - నగరాజ సుత వంద్య
నిగమాగమ వేద్య - జగమెల్ల నినుపొగడ
రాగరంజిత నవరస భావ కల్పకవల్లి
వేగమే నను బ్రోవుకల్లి - వినుత దయామృతవల్లి ॥ఇ॥

# శారదా! సర్వకళా విశారదా!

మేళకర్త : 22 రాగము : ఆభోగి

ఖరహర ప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమదస

అవరోహణము : సదమగరిస

పల్లవి

శారదా! సర్వకళా విశారదా!
నారదాది ముని సన్నుత వరదా! ॥శా॥

చరణము

1. బృందారక సంపూజిత నీవు
ఇంద్రాణిస్తోత్ర ప్రసన్నవు నీవు
వందిత మునిగణ సంకీర్తన నీవు
బృందగాన వేద సారము నీవు ॥శా॥

2. చంద్ర చంద్రికా ధవళ కాంతివి నీవు
శారదాభ్ర శుభ్ర వసన ధారణి నీవు
పుండరీక సింహాసన హంస వాహిని నీవు
జపమాలా పుస్తక వీణా పాణివి నీవు ॥శా॥

3. చల్లని చూపుల చదువుల తల్లివి నీవు
ఉల్లము నందున నమ్మిన బోత్రువు నీవు
కల్లాకపటము లేక ఎల్లర కరుణింతువు నీవు
వెల్లిగ విద్యల నొసగు విజ్ఞాన జ్యోతివి నీవు ॥శా॥

# జయ మంగళ గౌరి

మేళకర్త : 23 | రాగము : గౌరీమనోహరి

గౌరీ మనోహరి | తాళము : ఆది

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

జయ మంగళ గౌరి
జయ లోక పావని
జయ జగ జ్జననీ
జయతు జయతు ||జ||

చరణము

1. భామిను లెల్లరు - సేమమ్ముతో కొలువ
క్షేమమ్ము గూర్చెడి - క్షేమవు నీవమ్మ
సువాసిను లెల్లరు - భక్తితో నినుకొలువ
మాంగల్యముల గాచు - సర్వమంగళ వమ్మ ||జ||

2. కన్నెలెల్లరు నిన్ను కడుభక్తి కొలువంగ
మనసున్న వరులను మమతతో గూర్తువు
నోచి నమ్మలకెల్ల నోరార వరమిచ్చి
సౌభాగ్యము లొసగి శుభముల గూర్తువు ||జ||



# పలుకవా నాతల్లి

మేళకర్త : 24 రాగము : వరుణప్రియ

వరుణప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

పలుకవా నాతల్లి
అలుకయా నామీద ॥ప॥

అనుపల్లవి

అల్లరి మూకలతో ఆడి తిరిగితినా!
పలువల దరిజేరి తులువగా మారితినా! ॥ప॥

చరణము

1. జననమొందిన దాది - జననిగా నిను దలచి
వనులు గిరులు తిరిగి — నినువెదకు చున్నాను
కానరావా! నాకు - కనికరమే లేదా!
మనన సేతునెపుడు - మానసంబున నిన్నె ॥ప॥

2. వంచితులు దరిజేరి - వంచింప జేశారు
మంచితనమును జూచి - పొంచి వంచించారు
సంచితార్థములెల్ల - సమయింప జేయు (సి)
వంచకుల నెల్లర - వధియింపు మమ్మా ॥ప॥

3. కలకాల మీరీతి - కలతలందున మునిగి
మేలోన గూర్చొడి - మేలు వేల్పుగ దలచ
మేలు కనక నాతోడ - మేలమాడే వేల
జాలమ్మునే సైప - జాలితో కృపజూడు ॥ప॥

# లోకాల నేలేటి లోకే తల్లి

మేళకర్త : 25 రాగము : భానుప్రకాశము

మార రంజని తాళము : జంపె

ఆరోహణము : సమగమ పదస

అవరోహణము : సదపమ గరిస

చరణము

1. లోకాల నేలేటి లోకేశ్వరీ తల్లి
మాకెల్ల కడగండ్ల - బోకార్చు మాతల్లి ॥లో॥

2. భక్తి భావము నిల్పి - భుక్తిముక్తుల నొసగి
శక్తియుక్తులనెడి సిరులెల్ల జేకూర్చు ॥లో॥

3. నిన్ను సేవించెడి భాగ్య - మెన్ని జన్మల ఫలమొ
మన్ననను నను జూడు - మెన్నకుము దోసముల ॥లో॥



# త్రిభువన సుందరి

మేళకర్త : 26 రాగము : శుక్రజ్యోతి

చారుకేశి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిపద మగరిస

పల్లవి

త్రిభువన సుందరి - త్రిలోక పాలని
శుభ్రజ్యోత్స్నా - సురుచిర రూపిణి ॥త్రి॥

అనుపల్లవి

పరాత్పరి పరంజ్యోతి - పరమేశ్వరి పరాశక్తి
కరుణాకరి వరదాయిని - అరుణవర్ణ వసన ధారిణి ॥త్రి॥

చరణము

ఇష్ట సిద్ధులను - అనురాగమున నిచ్చి
ఇష్ట కామితముల - నెల్లర కొసంగు
కొల్హాపురిలక్ష్మి - కోమరొప్ప పూజింతు
సదయ హృదయి నిన్ను - సన్నుతింతును భక్తి ॥త్రి॥



# మనసున్న దేవతా !

మేళకర్త : 27 రాగము : పద్మరాగము

సరసాంగి తాళము : ఖండగతి-ఏక తాళం

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగస

ప ల్ల వి

మనసున్న దేవతా - మదినిన్నె కొలిచాను - నా
మనసు తెలిసికూడ - మమత జూపవదేమి ||మ||

చ ర ణ ము

1. మకశరివా ! నీవు మాయల జూపేవు
సతమతము జేసేవు - వెతలలో ముంచేవు
హితము నీకిది యెల్ల - సుతుడనే జనయిత్రి
సతము నిన్నే నమ్మి - సన్నుతింతు సుగాత్రి ||మ||

2. దేవాలయంబుల - దర్శింపగా లేను
సేవకుని వలె నిన్ను - సేవింపగా లేను
తీర్థాల మున్గుటకు - తీరుబడియును లేదు
హృదయాలయంబున - నిను నిల్పి కొలిచెదను ||మ||



# ఓం శక్తియని నిన్ను

మేళకర్త. 28 రాగము : శహానా

హరికాంభోజి తాళము : జంపె

ఆరోహణము : సరిగమపమదనిస

అవరోహణము : సనీదప మగమరిగరిస

## చరణము

1. ఓం శక్తి ఓంశక్తి-ఓంశక్తియని నిన్ను
ఉల్లమందున నిల్పి - ఎల్లవేళల కొలుతు
చల్లగా నను చూడు జననీ - నా
మేలుకని పలుకొను మమ్మా భవానీ ॥ఓం॥

2. ఎన్నెన్నొ జన్మల – పుణ్య ఫలమ్ముగా
ఈజన్మనే బొంది - మసలు చున్నాడను
జన్మజన్మకు నిను కొలుచు భాగ్య మిమ్మా
నిన్ను నమ్మిన నన్ను పాలింప రమ్మా ॥ఓం॥

3. నీపాదసేవయే - నిరతమ్ము నేసేతు
నీనామ స్మరణమే నిత్యమ్మునే నెంతు
నీకీర్తనములెపుడు పాడుదు నమ్మా!
నీ పాద రేణువుగ - నిల్పుకో వమ్మా! ॥ఓం॥

# ఆదరించుమో తల్లి

మేళకర్త : 29 రాగము : శుద్ధసావేరి

ధీర శంకరాభరణము తాళము : మిశ్రచాపు

ఆరోహణము : సరిమ పనిస

అవరోహణము : సదప మరిస

పల్లవి

ఆదరించుమో తల్లి
అనురాగ సుధల జల్లి ॥ఆ॥

చరణము

1. అమృత వర్షిణి - ఆనంద దాయిని
అఖిల జగాలకు అమ్మవు నీవని
దీనుల పాలిట - దిక్కైనావని
నిన్నే నమ్మితి లోకైక జనని ॥ఆ॥

2. పరిపరి విధముల - ప్రణుతించి సేవింప
పరమేశ్వరీ నన్ను - పాలింప రావా!
పతిత పావని - పరాత్పర సేతువ
పతితుని నన్ను - బ్రోవగ రావా! ॥ఆ॥

3. కరుణా శాలిని - కామాక్షిని
కామితార్థఫల దాయిని జనని
కమల నయనీ - కమల వదనీ
కరుణించి కాపాడు కాత్యాయనీ ॥ఆ॥

# కలయా లేక వైష్ణవ మాయయా!

మేళకర్త : ౬0 రాగము : సామంతము

నాగానందిని తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదనిపమగరిస

ప ల్ల వి

కలయా లేక వైష్ణవ మాయయా!
తెలియగనైతిని. తెలియజెప్పవమ్మా ॥క॥

అ ను ప ల్ల వి

కల కాలముగ నిన్ను-తలచు చున్నాను
కనిపింపగా రావు-విని పింపదా మనవి ॥క॥

చ ర ణ ము

1. విశ్వమోహిని నీవు-విశ్వకారణి నీవు
వినుత గుణ శాలినివి కాత్యాయనీ జనని
సర్వ మంగళము లొసగు - సర్వేశ్వరీ భవాని
సచ్చిదానంద జగజ్జీవ జీవన (జననీ) కారణి ॥క॥

2. విన్నపాలాలించు విశ్వేశ్వరీ తల్లి
నిన్నె నామది నిల్పి మరిమరి వేడితిని
మన్నన జేసి నను మమతతో జూచి
కను పాపలనువలె కాపాడు జనయిత్రి ॥క॥

# పరిహాస భాజనుడ

మేళకర్త : 31 రాగము : కలహంస

యాగప్రియ తాళము : జంపె

ఆరోహణము : సరిమ పదనిదస

అవరోహణము : సనిదపమరిస

పల్లవి

పరిహాస భాజనుడ - పరిదేవనము సేయ
పరియాచకమేల - పరమేశ్వరీ బ్రోవ ॥ప॥

చరణము

1. దుష్టులు దరిజేర - ఇష్టులే యనుకొంటి
నష్టాల ననుముంచి - నగుబాటు జేశారు
కష్టాల నెదురొడ్డి - కడగండ్ల పాలైతి
కడు జాలిజూపి నను - కాపాడ వేడితి ॥ప॥

2. ఎదలోన నినుదలచి - వేదనల మఱచితిని
చదలేటి కెరటాలై - కదలేను భావాలు
పదములే పాటలై - పరవశమ్మొనరింప
పద్మాక్షి నినుగూర్చి - భక్తితో పాడితిని ॥ప॥

3. నగుమోముతోనాదు - దిగులెల్ల తొలగించు
అగణిత గుణసాంద్ర - నగరాజ సుత వంద్య
ముగురమ్మలకెల్ల - మూలంబు నీవనుచు
జగతియెల్ల నుతింప - జాగేల నను బ్రోవ ॥ప॥

# దామోదరుని సతి-ఏమనెను నీపతి

మేళకర్త : 32 రాగము : రాగ చూడామణి

రాగవర్ధని తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పస

అవరోహణము : సనిద మరిగస

పల్లవి

దామోదరుని సతి - ఏమనెను నీపతి ?
మాదు కోర్కెలదీర్చి-మమకె జాపకు మనెనా? ॥దా॥

చరణము

1. మాధవీ మనసిజుని - మాతవై యున్నావు
మధు సూధనుని యొక్క - మాయవై వెలిశావు
పృథివి తల్లి నీకు సవతియైయున్నదని
పృథ్వి జనుల మీద పొలయలుక బొందితివ ॥దా॥

2. కామితార్థము లొసగు - తమ్మియింటి గజిత
ఏమి దోసము చేసి - ఇడుమల పడినానొ
ఏమి తెలియని నన్ను - ఏరీతి బ్రోచెదవొ
నెమ్మదిని దయయుంచి-ధీమంతు జేసెదవొ ॥దా॥



# ఒకసారి కనిపింపవా !

మేళకర్త : 33 రాగము : గాంగేయభూషణి

గాంగేయభూషణి తాళము : ఝంపె

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

## పల్లవి

ఒక సారి కనిపింపవా !- ఓ దేవి -
నీకను చూపులనను - కరుణింపవా ! ॥ఒ॥

## అనుపల్లవి

ముక్కోటి దేవతలు - ముదమార నిను కొలువ
ముల్లోకముల నేలు - మూకాంబికా తల్లి ॥ఒ॥

## చరణము

1. వీరాధి వీరులని - విర్రవీగెడి వారి
గర్వమ్మునణచిన - శ్రీగౌరి జనయిత్రి
సర్వలోకాలకు - సర్వమంగళము లొసగు
సర్వమంగళరూపి - సర్వమంగళా తల్లి ॥ఒ॥



# అనంత శక్తి రూపిణి

మేళకర్త : 34 రాగము : వాగధీశ్వరి

వాగధీశ్వరి తాళము : రూపకం

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

అనంత శక్తి రూపిణి - ఆనంద దాయిని
అఖిలాండేశ్వరి - అభిరామి జగదంబ ||అ||

అనుపల్లవి

కరుణా సాగరి - కమనీయ శుభగాత్రి
సురాసుర వందిత - సుబ్రహ్మణ్య జనయిత్రి ||అ||

చరణము

1. నత జాలముల నెల్ల పాలింతువా!
వెతలను తొలగించి కరుణింతువా!
సతము మమత నాపై జూపింపవా! - నీ
కతలెల్ల నిజమని ప్రకటింపవా! ||అ||

2. అరిషడ్వర్గములను అణగార్చవా!
సురుచిర జీవనము కల్గింప వా!
సరివారితో నన్ను సరిజూచవా! - నా
పరువమ్ము నిల్పి నన్ను దరిజేర్చవా! ||అ||

# హిమగిరి కుమారి-ఉమా మహేశ్వరి

మేళకర్త : 35 రాగము : హంసఘంటాణము

శూలిని తాళము : ఆది

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిపమ గమరిస

పల్లవి

హిమగిరి కుమారి - ఉమామహేశ్వరి
రమాభారతీ స్నేహ సంవర్ధనీ ॥హి॥

చరణము

1. నేమముతో నిను నామది గొల్చితి
క్షేమము గూర్చే క్షేమవు నీవని
ప్రేమతో చల్లగ నన్నేలు జనని
కామితార్థ ఫల దాయిని కాత్యాయని ॥హి॥

2. తల్లి తండ్రి గురు దైవము నీవని
ఉల్లములో నెంతు నెల్లవేళలను
జాలమొనర్పక - చల్లని చూపుల
జల్లులు కురిపించి మేలొనగూర్పుము ॥హి॥



# ఏల జాలి రాదు?

మేళకర్త : 36 రాగము : గంభీరనాట

చలనాట తాళము : రూపకం

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఏల జాలి రాదు - ఈలీల
జాల మేల నమ్మా - నాపై ॥ఏ॥

అను పల్లవి

మేలు కనగ లేవా! - నన్నేలు జనని రావా!
మేల మాడనేల — నా - కలత బాప రావా! ॥ఏ॥

చరణము

మనసు తెలిసి కూడ - కనను నీదు జాడ
మానసమున నిన్ను - మహిత భక్తి కొలుతు
వినుత కీర్తనములు - దిశలు మారు చెలగ
దిన దినమ్మును పాడి - ఘనముగా సేవింతు ॥ఏ॥

# కోతి వంటి మనసు

మేళకర్త : 37      రాగము : ఆలాపి

సాలగము      తాళము : ఏకతాళం

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస


## పల్లవి

కోతివంటి మనసు - కుదురుగా నుండదు
ఊహలెన్నొ కల్పించి - ఉయ్యాల లూగించు-సయ్యాటలాడించు ||కో||

## చరణము

1. మనసు నీపై నిలుప - బ్రతుకు నిలకడ లేదు
కామాక్షి నిను దలప - ఏకాగ్రతయు లేదు
నీనామ కీర్తనల - పాడ గళ మది లేదు
ఏమి సేతును తల్లి - ఎటుల బ్రోతువో తల్లి ||కో||

2. దిన దినమ్మును బ్రతుకు - దుర్భరం బయ్యెను (బాయెను)
దూర్తుల స్వార్థుల - వంచన పెరిగెను
జీవన పోరాట - మారాట మాయెను
మది నిన్ను దలచెడి - వ్యవధి లేదాయెను ||కో||



# ఏమమ్మ తల్లి-ఓ మహాలక్ష్మి

మేళకర్త : 38 రాగము : జగన్మోహనము

జలార్ణవము తాళము : జంపె

ఆరోహణము : సరిమ పదసనిస

అవరోహణము : సనిదపమగరిస

## పల్లవి

ఏమమ్మ తల్లి - ఓమహాలక్ష్మి
నన్నే (మమ్మే)ల రావేల - ఓ విష్ణుపత్ని ||ఏ||

## అనుపల్లవి

నోములెన్నో నోచి - నుతియించి పూజింప
కామితమ్ములదీర్చు - కారుణ్య మూర్తి ||ఏ||

## చరణము

పరిపరి విధముల - ప్రణుతించి పూజింప
నా మొఱ నీకేల - వినిపింప దమ్మా!
పద్మ నాభున కీవు - పదములొత్తు చున్నావ
పాప పాన్పుపైన - పరవశము చెందేవ ||ఏ||



# కంచి కామాక్షి

మేళకర్త : 39 రాగము వరాళి

ఝాలవరాళి తాళము : ఆది

ఆరోహణము : సగరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

కంచి కామాక్షి - మధుర మీనాక్షి
కాశి విశాలాక్షి - ఓ కంజదళాక్షి ॥కం॥

అనుపల్లవి

మూకాంబిక నీవె - జ్ఞానాంబిక నీవె
భ్రమరాంబికనీవె - అభిరామి శివకామి ॥కం॥

చరణము

1. అండపిండ బ్రహ్మాండ - భాండము లన్నియును
నీకను సన్నల చరియించు గద తల్లి
ఆర్తులైన అఖిల జీవుల కెల్లను
ఆకలి దీర్చెడి - అన్నపూర్ణా తల్లి ॥కం॥

2. భవ సాగరము నీదు - శక్తియే చాలక
భయమున నున్నట్టి జీవుల కెల్లను
నావగా నీవుండి దరిజేర్చి బ్రోతువు
భయముడిపి మమ్మెల్ల - దయతోడ కావుము ॥కం॥

# గాలిమేడల బ్రతుకు

మేళకర్త 40 — రాగము : నభోమణి

నవనీత — తాళము : ఆది

ఆరోహణము : సరిగరిమపస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

గాలి మేడల బ్రతుకు - ఏలాగు భరియింతు
నామీద దయజూపి - నన్నేల రావేమి? ॥గా॥

అనుపల్లవి

కలకాల మెన్నెన్నో - కడగండ్ల గడిపాను
మనసు తెలిసిన తల్లి - మమత జూపవదేమి? ॥గా॥

చరణము

ఆరడుల పోద్రోచు - కరుణామయి నీవు
కారు చీకటి యందు - కాంతిపుంజము నీవు
సంసార సాగరము - తరియించు నావవు
ప్రణుతి జేసెదు నీదు - భక్తుని నను బ్రోవు ॥గా॥

# పాహిమాం పరాశక్తి

మేళకర్త : 41 రాగము : చంద్రజ్యోతి

పావని తాళము : ఖండచాపు

ఆరోహణము : సరిగమ పదస

అవరోహణము : సదపమ గరిస

పల్లవి

పాహిమాం పరాశక్తి
పాహిమాం పరంజ్యోతి ॥పా॥

చరణము

1. దేహిని నిను మాతగ
అహరహమ్ము సేవించితి
అహస్కర చంద్ర నయనీ – నా
అహము నెల్ల మాన్పు జనని ॥పా॥

2. బ్రహ్మవిష్ణు మహేశ్వరుల
జన్మలకు కారణమీవని
మహిమాన్విత రూపిణి వని
ఇహపర సుఖదాయి నినుకొలుతు ॥పా॥

3. ఇడుమలలో నున్న వారి
కడగండ్లను తొలగ జేసి
ఎడుగడగ నిల్తు వనుచు
కడువడి గావ వేడినాను ॥పా॥

# ఏ కులము నాది-ఏ మతము నాది

మేళకర్త : 42 రాగము : మేచ సావేరి

రఘుప్రియ తాళము : రూపకం

ఆరోహణము : సరిమ పనిస

అవరోహణము : సనిపమగరిస

పల్లవి

ఏ కులము నాది - ఏ మతము నాది
ఓ లోక పావని-ఓ జగజ్జనని ॥ఏ॥

చరణము

1. జనన మందిన నాడు - ఏ కులమొ తెలియదు
బుద్ధి తెలియని నాడు - ఏ మతమొ తెలియదు
ఐకమత్యము లేని - కులము లెందులకు
మానవత్వము లేని - మతము లెందులకు ॥ఏ॥

2. అనురాగములె లేని - మనుజు లెందులకు
అడియాశలతో వరలు - నరుల దెందులకు
కులమత ద్వేషాల - కుమ్ములాటెందులకు
కలియుగ ధర్మమా - తెలుపవే నా తల్లి ॥ఏ॥

P. T. O.

3. శాంత సహనము లెల్ల - ఎండమావులాయె
   సత్యాహింస లెల్ల - మేడిపండులాయె
శమదమాదు లెల్లగాలిమేడలాయె
   హింసాప్రవృత్తియే రాజ్యమేలగ సాగ ॥ఏ॥

4. మందుడను లౌక్యమ్ము - లెరుగకే బ్రతికితిని
   అజ్ఞాన తిమిరాన - అలమటించుచు నుంటి
పలువల మోసాల - పలుపాట్లు పడితిని
   ఎందులకీజన్మ - మిక చాలు ననుకొంటి ॥ఏ॥

5. కులమతమ్ములు లేని - క్రొత్తలోకమున
   జాతి విద్వేషములు లేని - నవ్యజగమ్మున
సమ సమాజము కల్గు - మమతా జగత్తున
   జీవింపగా నెంతు - దీవింపుమో తల్లి ॥ఏ॥



# నీపదాంబుజములనే నెరనమ్మితిని

మేళకర్త : 43 రాగము : మారువగౌళ

గవాంబోధి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

నీ పదాంబుజములనే నెరనమ్మితిని
ఓపతిత పావని - లోకేశ్వరీ జనని ॥నీ॥

అను పల్లవి

పలువల దుడుకు తనమ్ముల-బలిపశువులీ బేల జనమ్ములు
కలుములు గలవారలీ దళితుల కెన్నో ఇడుమల కుడిపింతురు ॥మా॥

చరణము

పాపభారము నోపజాలక-పాపఁడేని వేయి శిరములు
నొగిలి పోయి యూడ్పులెగసెను జగతి వణకెను
పాపౌఘము సైపజాలక పుడమి తల్లి ఖేద మొందెను
శోక భయమ్ముల తొలగించి -లోక శ్రేయము గూర్చుమమ్మా ॥నీ॥

# నీ సుతుడ నేగాన!

మేళకర్త : 44 రాగము : భవప్రియ

భవప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

నీ సుతుడ నేగాన! నిను పూజింపగ లేనా!
నీ సన్నిధికి రాలేనా! నాజననివి నీవే కాదా! ||నీ||

అనుపల్లవి

నీ కమల నయనాల కురియు దయామృతపు చాలు
చల్లని వెన్నెలల సిరులు - నాపై ప్రసరించిననే చాలు ||నీ||

చరణము

సిరి సంపదలు గాని వరము లిమ్మని గాని
పరమ పదమునుగాని నే కోరుట లేదు
నీ పాద సేవయును నీదు భక్తుల చెలిమి
ఈ జీవులపై దయను నాకొసంగ వేడెదను ||నీ||



# కనగలనా నిన్ను

మేళకర్త : 45 రాగము : శుభపంతుమాళి

శుభ పంతువరాళి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

కన గలనా నిన్ను - కనుల కరవు దీర
కనిపింపవాతల్లి - కమలాక్షి కామాక్షి ॥క॥

చరణము

1. మణి మకుట కుండల నాసికా భూషల
వరదాభయ శూల పద్మ హస్తాల
ఘన సార కస్తూరి హరిత కుంకుమ గాత్రాన
హేంబట్టు వసన సిందూర మాలికల ॥క॥

2. ఎన్నెన్నో రీతుల నిన్ను ప్రార్థించితిని
జప తపమ్ముల తోడ నిన్ను సేవించితిని
ఎన్నగా నామదిని ఏనాడు గాని
ఏమరక తలచితిని - ఏడుగడ నీవనుచు ॥క॥

# ఎన్నగాను శక్తిభజన

మేళకర్త. 46 రాగము : శ్రీకంఠి

షడ్విధమార్గణి తాళము : రూపకం

ఆరోహణము : సగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

చరణము

1. ఎన్నగాను శక్తి భజన
మిన్నగాను చేయుచున్న
అన్ని రీతు లాదు కొనుచు
కన్న తల్లి పలెను గాచు ॥ఎ॥

2. కోటి సూర్య ప్రభల వెలుగు
సాటి వేల్పు లెవరు లేని
మేటి దేవ తామె కాదె
మేలు గూర్చు జనని కాదె ॥ఎ॥

3. ఎన్ని జన్మలందు గాని
వినుతి చేసి పూజ సేయ
వినతి వినుచు కృపను జూపి
కనుల రెప్ప రీతి బ్రోచు ॥ఎ॥

4. మనసు తెలిసి సట్టి తల్లి
మనసు నందు సతము నిల్పి
ఘనము గాను నుతులొనర్ప
ఘనత గాంచ గలము కాదె ॥ఎ॥

# సర్వమంగళా మంగళగౌరి

మేళకర్త : 47 రాగము : మారువ నారాయణి

సువర్ణాంగి తాళము : త్రిపుట

ఆరోహణము : సరిగమ పదస

అవరోహణము : సదనిప మగరిగస

పల్లవి

సర్వమంగళా మంగళ గౌరి
సర్వలోక శుభదాయిని గౌరి ॥స॥

చరణము

1. అమ్మల గన్న అమ్మవు నీవు
అఖిల సురాసుర పూజిత వీవు
ముగురమ్మలకు మూలము నీవు
భక్తాళి భృంగ పద్మము నీవు ॥స॥

2. నిను మది నెంచ పుణ్యము కల్గును
నిను భజియింప ముక్తి లభించును
నీ చరణము లంటి శరణని వేడిన
అభయ మొసంగి అనిశము బ్రోతువు ॥స॥



# తులసమ్మ తల్లి

మేళకర్త : 48 రాగము : శుద్ధ గాంధారి

దివ్యమణి తాళము : జంపె

ఆరోహణము : సరిగమ నిస

అవరోహణము : సనిదని పమరిస

పల్లవి

తులసమ్మ తల్లీ - మ్మమేలు విత ల్లి - మా
ఇల వేల్పుగా - వెలసిన లక్ష్మివి ॥తు॥

అనుపల్లవి

ఇల్లాండ్ర సౌఖ్యమ్మ - లెల్లను చూచేవు
ఆరోగ్య భాగ్యంబు - లనిసంబు గాచేవు ॥తు॥

చరణము

1. శ్రీ కాంతుమెడయందు - తోమాలగా వెలసి
సేమంబు గూర్చేవు సీమాతులగు రీతి
లోకుల కష్టాల బోకార్ప వమ్మ
మాకెల్ల బాసటై మము బ్రోవ వమ్మా ॥తు॥

2. రోగాల బాధల దరి జేర నీయక
భాగ్యాల నెల్లను బహురీతు
భోగాల తేలించి భుక్తి ముక్తుల నిచ్చి
వగలెల్ల తొలగించు విష్ణుతుల

# ఏ కొరక నోము నోచితినో!

మేళకర్త : 49 రాగము : ధర్మావతి

ధవళాంబరి తాళము : ఆది

ఆరోహణము : సరిగమదనిస

అవరోహణము : సనిద మగరిస

పల్లవి

ఏకొరక నోము నోచితినో? - గతజన్మంబున
ఆకొరక దీర్పగ పుట్టితినో? - ఈ జన్మంబున ॥ఏ॥

చరణము

1. చల్లగ గాచే తల్లివి నీవని - పలుమరు వేడితిని
ఉల్లము నందున నిన్నే నిలిపి — ధ్యానము చేసితిని
ఏడుగడవు నీవే యంచును - ప్రాణములొసర్పితిని
కడువడి నను కాతువు - నీవని - ఎంతో మురిసితిని ॥ఏ॥

2. జగముల బ్రోచే జననివి నీవని - శరగున వేడితిని
ఎన్నో రీతుల నిను సేవించితి - నను కృపజూతువని
వేదన దీర్పగ వత్తువు నీవని - ఎంతో వేచితిని
నీదగు మాయల మర్మమెరుంగక - ఏమరి పోయితిని ॥ఏ॥

3. భక్తి కుదురక భావము సాగక - మానము దాల్చితిని
రాగము కుదురక గళము పెకలక - పాడుట మానితిని
జీవన సాగర మీదగ లేక - వేదన బొందితిని
నిను పొగడగ కాక కలము సాగక - వ్రాయుట మానితిని ॥ఏ॥

# ఆనంద దాయిని అభిరామి జగదంబ

మేళకర్త : 50 రాగము : ఘుర్జరి

నామనారాయణి తాళము : ఆది

ఆరోహణము : సరిగమపదనిస

అవరోహణము : సనిదప మగరిస

## పల్లవి

ఆనంద దాయిని – అభిరామి జగదంబ
అనంత శక్తి రూపిణి-ఆదిశక్తి పరంజ్యోతి ||ఆ||

## అనుపల్లవి

జగములెల్లను గాచు-జనయిత్రి జగదంబ
నిగమాగమ రూపి-నీరజాక్షి భవాని ||ఆ||

## చరణము

1. పలువలు పదవికై -కలతల కల్పించి
వేలల చలమున - బలిగొను చున్నారు
మారణ కాండతో - మంచికి ఉరివేసి
భయమును కల్పించి-నయమును అణచారు ||ఆ||

2. పగలతో రగిలెడి - సెగల పొగల తోడ
వగలతో నీసంతు - రగిలి పొగులు చుండ
ఏమి ఆనందమును - ఈవు పొందు చున్నావు
ఏమి సౌభాగ్యాల- ఈవు కల్పించి యున్నావు ||ఆ||

# సృష్టి యంతయును

మేళకర్త. 51 రాగము : కామవర్ధని

కామవర్ధని తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఈ సృష్టి యంతయును - ఈశ్వరీ నీవెకద
ఈరేడు లోకాల - నేలుదువు నీవెకద ॥ఈ॥

చరణము

1. ఈవులేని చోటు - ఇలయందు లేదమ్మ
నీదు కరుణామృతము లేదు కురియని చోటు
ఈ తరులు ఈగిరులు - ఈనదీ నదములు
నీదు కను సన్నల - నిలచి యున్నవి కాదె ॥ఈ॥

2. కాఱుచీకటి యందు - పయనించు జీవులకు
కాంతి పుంజమ్మగుచు - దారి చూపుదు వీవు
ఒడుదుడుకు జీవితము - కడు బడలి జీవించు
కడుదీనులగు వారి - కడుజాలి గాచెదవు ॥ఈ॥

P. T. O.

3. ఈ నీలగగనాన - కనిపించు తారకలు
ఏగతి చరియించు — ఏరీతి నిలుచునను
విశ్వరహస్యంబు - లెవ్వారెరుగగ లేరు
విశ్వ మోహినినీకె - విశదంబుగా తెలియు ॥ఈ॥

4. మరణించు జీవుల - ప్రాణంబెచటికి నేగు
కుక్షిలో అండమున - కెటుల ప్రాణము వచ్చును
ప్రాణులు జడములు - పుట్టి గిట్టుట యెల్ల
ఆదిపరాశక్తి నీకు - అవగతయె తల్లి ॥ఈ॥

5. నీదు మహిమకు సాటి లేదు - ఈ మహియందు
జగతి చక్రము త్రిప్పు - జనయిత్రి జగదాంబ
నీదు బిడ్డను నాదు - దోషముల మన్నించి
సద్గుణ వంతుగా - నను దిర్చుమో తల్లి ॥ఈ॥



## అనిమిష నయనాల

మేళకర్త 52 రాగము : రామప్రియ

రామప్రియ తాళము : ఖండచాపు

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

చరణము

1. అనిమిష నయనాల - అనురాగ సుధల జల్లి
అనిశంబు గాచేవు - అభిరామి మీనాక్షి
కనుమమ్మ చల్లని - కనుచూపులను నన్ను
వినుమమ్మ నాదగు - విన్నపాలను నీవు ॥అ॥

2. జగమెల్ల నిను పొగడు - జనయిత్రిగా దలచి
నగమెల్ల పోద్రోచు - నగరాజ సుతవనుచు
అఘపంకముల బడక - జాగృతిని కల్పించు
జగదంబ నిను కొలుతు - శర్వాణి శివకామి ॥అ॥

3. సురలెల్ల నుతియింప - సుందరేశ్వరుని
పరిణయం బాడితివి పాండ్యభూవిభుపుత్రి
సర్వేశ్వరీతల్లి - శిరువాని నీపతిని
మరులెల్ల కలబోసి - మమతల తేల్చితివి ॥అ॥

# ఆది పరాశక్తి - అఖిల లోకేశ్వరి

మేళకర్త . 53 రాగము : హంసానంది

గమనశ్రమ తాళము : ఆది

ఆరోహణము : సరిగమపదనిస
అవరోహణము : సనిదప మగరిస

ప ల్ల వి

ఆది పరాశక్తి - అఖిల లోకేశ్వరి
లేదు నీ సరి వేల్పు — లీరేడు లోకాల ॥ఆ॥

చ ర ణ ము

1. కల్పాంత మందున - కరి వరదుండు
కడలిలో శయనించి - యోగ్య నిద్ర నుండ
కర్ణ రంధ్రమ్ముల - మధుకైటబులు పుట్టి
కమలజు పీడింప - హతము గావించితివి ॥ఆ॥

2. లోక కంటకుడైన - మహిషా సురుండు
భీకరమ్మున మునుల - పీడింప సాగిన
లోకాల గావను - దుష్ట దనుజుని దునిమి
శోకాల బోకార్చి - శోభించినావమ్మ ॥ఆ॥

P. T. O.

3. తామస గుణుండు - తారకాసురుండు
తామర గర్భుని - తపమున తనియించి
వరము లెన్నో పొంది - సురలను పీడింప
షణ్ముఖుని పుట్టించి - సమయింప జేశావు ||ఆ||

4. ఆది అంత్యము లేక - అలరారు జనయిత్రి
మదియందు నిన్నెపుడు — మరిమరి తలంతుము
తామస మేలనో - మముగావ నీకమ్మ
మమతతో దరిజేర్చి - కృపజూపి మమ్మేలు ||ఆ||



# అందరి డెందము లందున వెలయుచు

మేళక ర : 54 రాగము : విజయ వసంతము

విశ్వంభరి తాళము : ఆది

ఆరోహణము : సమప దనిస

అవరోహణము : సనిప మగస

పల్లవి

అందరి డెందము లందున వెలయుచు
మంద మధుర దరహాసము చిందెదవమ్మా ॥మాలం॥

చరణము

1. మంద గామిని - మధుర భాషిణి
త్రిపుర సుందరి - త్రిలోక పాలని
శ్రీచక్ర వాసిని - శ్రీమంత్ర రూపిణి
సౌజన్య మూర్తివి - రాజరాజేశ్వరి ॥మాఅం॥

2. యోగ మాయా - మాయా మోహిని
సింహ వాహని - చిన్మయానందిని
సురుచిర గాత్రి - సూర్యాగ్ని నేత్రి
వరప్రదాయిని - పరంజ్యోతి జనయిత్రి ॥మాఅం॥

# ఏడు కొండలవాని - ఎదలోన వసియించి

మేళకర్త : 55 రాగము : కమల నారాయణి

శ్యామలాంగి తాళము : జంపె

ఆరోహణము : సరిమ పదనిస

అవరోహణము : సనిదప మగమరిస

చరణము

1. ఏడు కొండల వాని ఎదలోన వసియించి
ఎన్నెన్నొ రీతులను ఎల్లరను బ్రోచేవు
అంగరంగ భోగములెల్ల అమరంగ
మంగళమ్మగు నీకు అలమేలు మంగ ||ఏ||

2 శుక్రవారమునాడు సుదతీ మణులెల్ల
శుభ్ర వసనము దాల్చి శుచితోడ వత్తురు
నిన్నె మది కొల్తురు ఉల్ల ముప్పొంగ
మిన్నగా కృపజూడు అలమేలు మంగ ||ఏ||

3. పసువు కుంకుమలతో పసుపు గంధమ్ములతో
పద్మమ్ము విరజాజి మల్లియల పూజింప
అన్ని సంపదలు మాకు అమరంగ
ఆదుకొనెదవమ్మ అలమేలు మంగ ||ఏ||

# మహిత శక్తి కల్గు దానవు

మేళకర్త : 56 — రాగము : త్రిమూర్తి

షణ్ముఖప్రియ — తాళము : మిశ్రచాపు

ఆరోహణము : సరిగమ దనిస

అవరోహణము : సనిద మగరిస

చరణము

1. మహిత శక్తి కల్గు దానవు
మహిమలెన్నో యున్న దానవు
మనుజు లెల్ల కొలుపు సేయ
మహిత గతిని వెలుగు దానవు ॥మ॥

2. కాల గతిని నిలపు దానవు
కాల చక్రము త్రిప్పు దానవు
త్రిగుణముల కాత్మవైనా
త్రిగుణా తీతగ వెలయు దానవు ॥మ॥

3. జగతి జనుల బాధలెల్ల
వేగదీర్చి వరలు దానవు
నీదు సంతు వంతల త్రుంగ
ఆదుకొనెడి జనని వీవు ॥మ॥

# నీచరణాంబుజముల

మేళకర్త : 57 రాగము : సింహేంద్రమధ్యమం

సింహేంద్రమధ్యమం తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

నీచరణాంబుజముల దరి చేరితి తల్లి
బ్రోచుటకేల జాలము తల్లి ॥నీ॥

చరణము

1. చరాచర లోకాల జీవుల నెల్లను
పరాకు సేయక బిరాన బ్రోతువు
సరగున నను బ్రోవగ రావమ్మా!
పరాశక్తి శంకరీ జననీ ॥నీ॥

2. పరాత్పరి పతిత పావని
పరిదేవన విని పాలింప వమ్మా!
కరుణాశాలిని కామవర్ధని
వరము లొసంగి వేగమె బ్రోవుము ॥నీ॥

# ఏమి జూచి పెళ్ళాడితివి

మేళక_ర్త : 58 రాగము : హేమవతి

హేమవతి తాళము : రూపకం

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

ఏమి జూచి పెళ్ళాడితివి - ఓ హైమవతి
ఏమి జూచి పెళ్ళాడితివి ॥ఏ॥

అనుపల్లవి

జటా జూటము పెంచి కెం - జడలు వ్రేలెడు వాని
నాట్యవినోదుడగుచు - నిటలాక్షము గల వాని ॥ఏ॥

చరణము

1. అంగమంతయు బూది - అలము కొనిన వాని
పెంజిలువ పేరుగా - రంజిల్లెడు వాని
పచ్చి ఏనుగు తోలు - పచ్చాడముల వాని
పులితోలు వలువగా - మేన దాల్చిన వాని ॥ఏ॥

2. రుద్రభూమిలో నెలవు - ప్రేతంబుల కొలువు
ముదిగొడ్డు వాహనము - ముచ్చటగా నెక్క-
పదిమంది హాసియింప - బిక్షాటనమ్మే చేయు
పంచముఖునే వలచి - పరిణయంబాడితివి ॥ఏ॥

# మనుపరావ - జనని నన్ను

మేళకర్త : 59 రాగము : ధర్మావతి

ధర్మావతి తాళము : మిశ్రచాపు

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

మనుప రావా !. - జనని నన్ను
వినతి వినవా ! - కనగ లేవా ! - ॥మ॥

అను పల్లవి

కరుణ జూపు - సరణి యిదియా !
ధరణినేలే విధము యిదియా ! ॥మ॥

చరణము

1. దాన వత్వపు మారణాగ్నికి
మంట లెగసెను - మింటి నంటుచు
మానవత్వము - మంట గలసెను
మనుజు లందున - మమతతొలగెను ॥మ॥

2. చిరు చేపల పెనుచేపలు
మ్రింగు రీతి జనులు వరలిరి
అణగారిన దళిత నరుల
శ్రమను దోచుక తినగ సాగిరి ॥మ॥

# శ్రీదేవి పదముల

మేళకర్త : 60 రాగము : హంసనాదం

నీతిమతి తాళము : రూపకం

ఆరోహణము : సరిమ పదనిస

అవరోహణము : సనిదనిప మరిస

వి పదముల బహుభక్తి భజియింప
పతిత పావనుజేసి - పరమ పదము నొసగు ॥శ్రీ॥

అ ను ప ల్ల వి

కలయందునన్నైన - మెలకువ నైనను
తలచిన యంతనే - మేలొన గూర్చును ॥శ్రీ॥

చ ర ణ ము

1. వేదాంత వేద్యులు - వెదకుచున్న పదము
వేద వేదాంతాల - గుప్తార్థమగు పదము
నాద బిందు కళాతీతమా శ్రీ పదము
నారదాదుల గాన నాదమిా పదము ॥శ్రీ॥

2. యోగ నిద్రను నున్న - విష్ణుగాచిన పదము
మహిషాసురు జంపి - నుతులగొన్న పదము
తారకాసుర దమను - జన్మ కారణ మిా పదము
సురలు సన్నుతింప - వరము లిచ్చిన పదము ॥శ్రీ॥

# సదయ హృదమే

మేళకర్త : 61 రాగము : కాంతామణి

కాంతామణి తాళము : మిశ్రచాపు

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

సదయ హృదయే జగన్మాత
జగము లేలే పూత చరిత ॥స॥

చరణము

1. పావనంబగు జీవితమ్ముల
జీవనము సాగింతు వీవె
జీవకోటిని కాతు వీవె
నీవు లేక లేదు జగతి ॥స॥

2. సుఖము దుఃఖము నీదు చేతులు
భోగ భాగ్యము నీదు మాయలు
రాగ బంధము నీదు జాలము
సాగ జేతువు కాలభ్రమణము ॥స॥

# సర్వమంగళా - మంగళగౌరి

మేళకర్త : 62 రాగము : రిషభప్రియ

రిషభప్రియ తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

### పల్లవి

సర్వమంగళా - మంగళ గౌరి
సరగున నన్ను కావగ వేడెద ||స||

### అనుపల్లవి

గిరిరాజ సుతా ! - ఆర్యాంబా ! వరదా !
అరమరిక లేక అందరి బ్రోతువు ||స||

### చరణము

సింహరాజ మధ్యమే - సింహరాజ వాహనే
మహాదేవి గౌతమీ - మహిషాసుర మర్దనీ
మహిమాన్విత కాళి - కాంతార నివాసిని
ఇహపర సుఖదాయిని - ఈశ్వరీ శర్వాణి ||స||

# శ్రీహరి ప్రియా ? - ఓపద్మాలయా !

మేళకర్త : 63 రాగము : లతాంగి

లతాంగి తాళము : ఆది

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిదప మగరిస

పల్లవి

శ్రీహరి ప్రియా ! - ఓ పద్మాలయా !
మాకెల్ల సిరులిచ్చి - మము బ్రోచు మాతా ॥శ్రీ॥

అనుపల్లవి

మాధవు హృదయాన - మమతతో వసియించి
మాకోర్కెలు దీర్ప - కొలువున్న జనయిత్రి ॥శ్రీ॥

చరణము

1. వైకుంఠ వాసినీ - వైష్ణవీ మహాలక్ష్మి
పరమాత్మ దేవేరి - పాప వినాశిని
పతితుల బ్రోచేటి - పాల్కడలి పట్టి
దయయుంచి మమ్మేలు - మంగళ దేవతా ॥శ్రీ॥

2. నిను గాంచు భాగ్యమ్ము లభియించునా నాకు
కనగలనా నిన్ను ఈజన్మ యందైన
కలుముల జనయిత్రి - కానంగ రావమ్మ
కనకమహాలక్ష్మి - కంజాయతాక్షి ॥శ్రీ॥

# పరాశక్తి పాహిమాం

మేళకర్త : 64 రాగము : సరస్వతి

వాచస్పతి తాళము : రూపకం

ఆరోహణము : సరిమ పనిస

అవరోహణము : సనిదప మరిస

పల్లవి

పరాశక్తి పాహిమాం
పాహిమాం ॥ప॥

అనుపల్లవి

పరంజ్యోతి పరాత్పరి
పతిత పావని ఫాల లోచని ॥ప॥

చరణము

1. మధుర భాషిణి - మంజుల రూపిణి
మంద గమని - ఇందు వదని
త్రిపుర సుందరి - త్రిలోక పాలని
మానస సరోవిహార మరాళి ॥ప॥

2. జగద్వందితే సురాసుర పూజితే
జగత్కారణే శివకేశవ వినుతే
నిగమాగమ నిర్ణయ కారణే
జిహ్వాగ్ర నివాస వాగ్భరితే ॥ప॥

# సిరుల నిచ్చి బ్రోచుతల్లి

మేళకర్త : 65 రాగము : హమీర్ కల్యాణి

మేచకల్యాణి తాళము : రూపకం

ఆరోహణము : సపమ పదనిస

అవరోహణము : సనిదప గమగరిస

పల్లవి

సిరుల నిచ్చి బ్రోచు తల్లి
వరము లొసగు కల్పవల్లి ॥సి॥

చరణము

1. సతము నిన్ను పూజసేయు
వెతల దీర్చి కాతు వనుచు
అతుల భక్తి గొల్తుమమ్మ
సతము నిన్నే మతుల దలచి ॥సి॥

2. పాల కడలి పట్టి వీవు
పద్మనాభుని పత్ని వీవు
ఇడుమ లెల్ల కడల ద్రోచి
కడు మోదము కూర్ప వమ్మా ॥సి॥

# జగజ్జననీ పావనీ

మేళకర్త : 66 రాగము : అమృతవర్షిణి

చిత్రాంబరి తాళము : రూపకం

ఆరోహణము : సగమ పనిస

అవరోహణము : సనిప మగస

చరణము

1. జగజ్జననీ పావనీ
జగజ్జీవన కారణి
నగరాజ సంసేవనీ
రాగ రంజిత మోహిని ॥జ॥

2. జనన మరణ తారణి
ధనుజ భయద శూలిని
సజ్జనాళి సంపోషణి
భయ విదూర కారణి ॥జ॥

3. కోమల పల్లవ గాత్రిణి
ముని జనాళి సంపూజని
భుక్తిముక్తి ప్రదాయిని
భువన మోహన కారణి ॥జ॥

# సర్వలోక సాక్షివి నీవని

మేళకర్త : 67 రాగము : సత్యవతి

సుచరిత్ర తాళము : ఆది

ఆరోహణము : సరిమ పదనిదస

అవరోహణము : సనిదప మగమరిస

చ ర ణ ము

1. సర్వలోక సాక్షివి నీవని
సదానిన్నె మది నమ్మితిని
సకల లోకపాలనీ భవానీ
సరగున నను గావుము జనని ॥స॥

2. దృష్టుడనై కనుగానక వరలితిని
పలువల మైత్రిని పతితుడనైతిని
తెలియక జేసిన తప్పుల నెల్లను
గణియింపక నను కావుము జనని ॥స॥

3. వంచకుల కుతంత్రముల భ్రమంగితిని
బ్రతుకు కొఱకెన్నో పాట్లు పడితిని
లోకపు తీరు తెలియక బేలనై బ్రతికితిని
ఏడుగడగ నిన్నే నమ్మితి కావుము జనని ॥స॥

# శ్రీరంగ ధామమున

మేళకర్త : 68 రాగము : జ్యోతిష్మతి

జ్యోతి స్వరూపిణి తాళము : ఆది

ఆరోహణము : సరిమ గపస

అవరోహణము : సనిదప మగమరిస

చరణము

1. శ్రీరంగ ధామమున - సిరుల కాణాచివై
శ్రీరంగని సేవించు - శ్రీరంగ నాయకి
భక్తితో నినుమది - ప్రార్థింతు నమ్మా !
నిత్యమ్ము నినుదలచి ధ్యానింతునమ్మా ॥శ్రీ॥

2. తెలతెల వారంగ - నిద్దురను వీడి
కావేరి నదియందు - మజ్జన మాడి
తిరుపాశురమ్ముల - తిరుపావు పాటల
భక్తులెల్లరు పాడి - భక్త్యంజలి ఘటింప ॥శ్రీ॥

3. శేష శయనుండైన - శ్రీరంగనాథుని
పాద పద్మములొత్తి - సేదదీర్చెడి నీవు
వెన్నుని ఎదలోన - మిన్నగా వసియించి
నోచి నమ్మల కెల్ల - సిరు లిచ్చి కాతువు ॥శ్రీ॥

# నీదర్శనమ్మ

మేళకర్త : 69 రాగము : బృందావన కన్నడ

ధాతువర్ధని తాళము : త్రిపుట

ఆరోహణము : సగమ పదస

అవరోహణము : సదప మగరిస

నీదర్శనమ్మ ఈజన్మయందైన
అనుగ్రహింపుము - అభిరామి శివకామి
నాతపమ్మును ఫలవంతమొనర్చి
నను దరి జేర్చుకోజననయిత్రి ॥

పల్లవి

కైలాస వాసిని - కరుణాశాలిని
దయజూపి నన్నేలు - దైత్యసంహారిణి ॥కై॥

చరణము

చంద్ర కళాధరుని - అర్ధాంగి శర్వాణి
ఇందిరా గీర్వాణుల - కిమ్మైన నెచ్చెలి
సన్నుత గాత్రిణి - సకలాఘ హారిణి
సదాశివుగూడిన - సాంబవీ భవాని ॥కై॥

# మంగళ మని

మేళకర్త : 70 రాగము : గౌరీమంతి

నాసికా భూషణి తాళము : రూపకం

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిప మగస

పల్లవి

మంగళమని మంగళమని మంగళమనరే
మంగళమని మీరందరును కొనియాడగ రండి ॥మం॥

అను పల్లవి

సర్వ మంగళా జనని సరగున విదువని
ఉర్విమానినీమణుల మాంగల్యముల గాచునని ॥మం॥

చరణము

1. వసుధ సుదతులెల్ల పసుపు కుంకుమలతో
భక్తితో పూజింప వరము లొసగి కాచునని
ముత్తైదువలెల్లరు మంగళహారతు లిచ్చిన
ఐదువతనమును అనిసము గాచునని ॥మం॥

2. మనసు నచ్చిన వరుని కన్నెలు కోరంగ
నోరార సుతియించి నోములను నోమంగ
మన్ననతో అందరి మమతలను దీర్చేటి
మంగళ దేవతగు సర్వమంగళా మహేశ్వరికి ॥మ॥

# వైకుంఠ వాసిని - వైష్ణవి

(అష్టలక్ష్మి సంకీర్తన - నవరాగమాలిక)

మేళకర్త : 71 రాగము : సత్యభామణి

కోసలము తాళము : ఆది

ఆరోహణము : సగమ పదనిస

అవరోహణము : సనిదప మగస

(రాగము : సత్యభామణి)

పల్లవి

వైకుంఠ వాసినీ - వైష్ణవీ

శ్రీవిష్ణుహృదయ సంవాసినీ - శ్రీమహాలక్ష్మి ॥వై

అనుపల్లవి (రాగము : సత్యభామణి)

పాల కడలిని పుట్టి - పద్మనాభుని పెళ్ళాడి

అనురాగమున జూచు - అభిరామి శ్రీఆదిలక్ష్మి ॥వై॥

చరణము (రాగము : : సారంగ)

1. సురాసుర లెల్లరు - క్షీరాబ్ధి చిలుకంగ

సూర్యకోటి ప్రభల - ధరణియెల్ల వెలింగి

సిరి సంపద లొసంగి - కడగండ్ల తొలగించి

వరదాభయ కరముల దీవించు శ్రీధనలక్ష్మి ॥వై॥

P. T. O.

2. గజరాజ గామిని – గజరాజ వాహనీ

కరివరదు భామిని - కామితార్థ దాయినీ

సురాసుర పూజనీ - సూర్యప్రభా భాసినీ

సుజనాళి పోషణి – జనయిత్రి శ్రీ గజలక్ష్మి ।వై।

(రాగం : : అఠాణా)

3. ఇందిరా సుందరీ - ఇందుని సోదరి

త్రిభువన పాలనీ - దైత్య సంహారిణి

అభయప్రదాయిని – అబ్ధిరాజ నందనీ

దిగ్విజయ కేతనీ - జనయిత్రి శ్రీవిజయలక్ష్మి ।వై।

(రాగం : మధ్యమావతి)

4. జీవనంబు సేయ - జీవనంబుల కొఱకు

జీమూతముల కల్పించి - వర్షమ్ము కురిపించి

వనములు పెంపొంద - ఓషధుల సృష్టించి

ధాన్యరాసుల పెంచు-మాన్యశ్రీ శ్రీధాన్యలక్ష్మి ।వై।


(రాగం : : సరస్వతి)

P. T. O.

5. వేదశాస్త్రి పురాణ - వేదాంతముల నెల్ల
వేద వెద్యుల నాల్క - నర్తింప జేయుదువు
చదువరుల మేధసు - వృద్ధి గావింతువు
విజ్ఞాన జ్యోతివగు - జ్ఞానాంబికా శ్రీవిద్యాలక్ష్మి ॥వై॥
(రాగం : : మోహన)

6. దుర్మార్గగాములేం - దుష్టుల నెదురొడ్డి
ధైర్యస్థైర్యమ్ముల - ధృతిని పెంపొందించి
సమరమున శౌర్యమ్ము - సజ్జనాళికి పెంచి
పుడమిజనుల నాదుకొనుతల్లి శ్రీధైర్యవీరలక్ష్మి ॥వై॥
(రాగం : : సురతి)

7. సప్తసంతానములు - సత్కీర్తి ఘటియింప
తర తరాలకు నిల్చు పేరు ప్రఖ్యాతు లొసంగి
సత్సంతానము కల వంశోద్ధరణ కల్గించి
సద్దయాగుణ శీలమ్ములిచ్చు-సత్యవతి శ్రీ సంతానలక్ష్మి ॥వై॥



# నవరాత్రి తిరునాళ్ళు

మేళకర్త : 72 రాగము : రసమంజరి

రసికప్రియ తాళము : రూపకం

ఆరోహణము : సరిగమ పదనిస

అవరోహణము : సనిప మరిస

పల్లవి

నవరాత్రి తిరునాళ్ళు - నవశక్తిరూపాల
నవ్యాను రాగాల - భువినెల్లగాచేవు ॥న॥

అనుపల్లవి

భువనేశ్వరీ నిన్ను - దివిజులు కొలువంగా
భువిజులు పూజింప - దివ్యత్వ మిత్తువు ॥న॥

చరణము


1. శ్రీశైల మందున భ్రమరాంబగా వెలసి
కొల్లూరు నందున - మూకాంబికవై వెలసి
శ్రీకాళహస్తిలో జ్ఞానాంబగా వెలసి
సకల జనాళిని - చల్లంగ బ్రోచెదవు ॥న॥

2. వగపెల్ల తొలగించు - నగరాజ వరపుత్రి
జగముల మేల్కొని - జగమేలు జనయిత్రి
గాయత్రి మంత్రాన - వసియించు సావిత్రి
దయతోడ నన్నేలు - జయమంగళగాత్రి ॥న॥

# భక్త్యంజలి

ఓం

శ్రీగౌరీ కరుణా రసామృతము నా
చిత్తంబునందోప నా
నా గీర్వాణపు రీతులెల్ల మదిలోనా
నర్తనంబాడంగ నా
శ్రీగైర్వాణి కృపాంత రంగ లగుచ్చున్
చిద్రూప రాజీవమై
నా గానామృత వాహినీ నినదమున్
నాదంబుగా జేయుతన్ ।





# ఇరువారం లోకనాథాన్ని గూర్చి ప్రముఖుల అభిప్రాయాలు

ఇరువారం లోకనాథంగారు తెలుగు పండితులు. ఎప్పుడు ఎక్కడ తారసిల్లినా ఒక సాహిత్యపు వరద వెల్లువలా ఎదురౌతుంటారు. వీరి "మరీచిక" కథానికల సంపుటి వెలువడింది. ఇంకెన్నో వెలువడ వలసి యున్నది.

—శ్రీ మధురాంతకం రాజారాం
(చిత్తూరు జిల్లా సాహిత్య చరిత్రనుండి)

★ ★ ★

శ్రీ ఇరువారం లోకనాథం జన్మతః కవి. ఆ పై పండితుడు కూడ. గాయకుడు కాలేక పోయినా సంగీత స్వర ఝరులను కడుపార గ్రోలిన రస పిపాసి. డెబ్బై రెండు మేళకర్తలను పరిశీలించిన విషయజ్ఞుడు. ప్రాచీన కవిత్వంనుండి అర్వాచీన కవిత్వం వరకు అన్ని ప్రక్రియలలో చేయి తిరిగిన జానపదుడు

— "ప్రజాకవి" శ్రీ యం. ఆర్. చంద్ర
(నీతిగీతాలు గ్రంథము నుండి)

★ ★ ★

శ్రీ ఇరువారం లోకనాథం గారు ధార్మికుడు, స్వతంత్ర జీవి నిరాడంబరుడు, నిగర్వి, శాంత స్వభావుడు, స్వతహాగా పండితుడు. అందునా సహజకవి. వీరు రచించిన శ్రీ "శ్రీనివాస రాగమాలిక" వారి దైవ భక్తికి తార్కాణం.

- శ్రీ వి. కృష్ణయ్య L. E. E.
అడిషనల్ అసిస్టెంటు ఇంజనీర్.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ
(నీతి గీతాలు గ్రంథము నుండి)

ముద్రణ:
నాగరత్న ప్రింటర్స్, చిత్తూరు.